హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

ఉదయం * 304495

హైదరాబాదు

సోమవారం

12-5-1975

THE ANDHRA PATRIKA
Regd. H/ HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 62
సంచిక : 40
పుటలు : 6
వెల : 25 పైసలు

అ మ్మ బ డు ను

MRT 3953 రిజిష్టరు నెంబరు గలిగి 1969 మోడల్ గల మంచి కండిషన్‌లో వున్న అంబాసిడర్ కారు అమ్మబడును.
కారును చూచుటకు ఈ క్రింద వారిని సంప్రదించవలెను :
Mr. Ranga Rao, CIBA GEIGY
Krishna Lanka, VIJAWADA-2.
నీల్సు బెండర్సు పైన చెప్పిన అడ్రసుకు సంప్రదించగలరు.

మద్రాస్‌కు మంచినీటి సరఫరా: ముఖ్యమంత్రి జలగం అభయం

మద్రాస్, మే 11 : మద్రాస్ నగరానికి మంచినీరు సరఫరా చేయాలని తమిళనాడు ప్రభుత్వం చేసిన అభ్యర్థనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత సానుభూతితో పరిశీలించగలదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నెరక్కడ హామీ యిచ్చారు.

బయ్యం కోసం నీటి కోసం పొరుగు రాష్ట్రాలు చేసిన అభ్యర్థనను మేము సదా అత్యంత సానుభూతితో పరిశీలిస్తాం. మేము మిన్నకుండం. పొరుగు రాష్ట్రాలలోని మా సోదరులను బాధపడనివ్వం' అని శ్రీ వెంగళరావు ప్రవాస తెలుగు మహాసభ ప్రాంతీయ సంఘం వారు తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన ఒక సన్మాన సభలో ప్రకటించారు.

మంచినీటి సమస్య మద్రాస్ పొరుగులకు ఒక అత్యంత ప్రధానమైన సమస్యగా పరిణమించిందనీ, ఇట్టి పరిస్థితి మున్నెన్నడూ రాలేదనీ ఆయన అన్నారు.

ఈ విషయంలో మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి కొంతకాలం క్రితం నాకొక లేఖ వ్రాశారు. కృష్ణా జలాల సంబంధించి అంతర్రాష్ట్రీయ వివాదాలు ట్రిబ్యునల్ నుండు వున్నాయనీ, అవి తేలగానే ఆయన అభ్యర్థనను పరిశీలిస్తామనీ నేను ఆయనకు సమాధానం వ్రాశాను. నిష్పక్షం ట్రిబ్యునల్ నుండు వుండటం వల్ల యిప్పుడు నేను అధికారికంగా ఏమీ చెప్పలేను.' అని శ్రీ వెంగళ రావు అన్నారు.

ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులూ ఈ విషయంలో ఇదివరకే చర్చలు జరిపారనీ, తాను చెప్పగలిగిందల్లా పొరుగు రాష్ట్రాల సోదరులను బాధపడనివ్వబోమని మాత్రమే నని శ్రీ వెంగళరావు అన్నారు.

రాష్ట్ర కార్మిక శాఖపై కేంద్ర మంత్రి విమర్శ

హైదరాబాద్, మే 11: ఆంధ్రప్రదేశ్‌లో కార్మికశాఖ బూటకపు వాగ్దానాలు చేస్తున్నదని కేంద్ర పునరావాసము, సప్లయిలశాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి విమర్శించారు.

రాష్ట్రంలోని దుకాణాలు తదితరసంస్థల ఉద్యోగులను యజమానులు యిస్తున్న తీరు దుర్భరంగా వున్నదని ఆంధ్రప్రదేశ్ దుకాణ ఉద్యోగుల సమాఖ్య 18 వ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ వెంకటస్వామి చెప్పారు.

ఇందుకు తాను రాష్ట్రకార్మిక మంత్రిని గాని ఉద్యోగుల నాయకులను గాని తప్పు పట్టటంలేదనీ తమ కోర్కెలను సాధించుకోటానికి శక్తివంతంగా పోరాటం సాగించక పోటవటం ఉద్యోగుల చేతప్పని తాను అంటున్నానని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో దుకాణాలు తదితర సంస్థల సిబ్బంది, ఎలాంటి బాధ్యతాలేకుండా గంటలు గంటలు పనిచేయవలసివస్తున్నదని అయన తెలియ జేశారు. వారికి గ్రాట్యుటీ గాని, ప్రావిడెంటు ఫండు సౌకర్యంగాని లేవనీ మంత్రి వెంటలేదా నాయకుల వెంట పడిపోవటంలో అర్థం లేదనీ ఆయనఅన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మంత్రి శ్రీ టి.అంజయ్య తమ ప్రసంగం అనంతరం సభనుంచి వెళ్లిపోయారు.

దుకాణాలు సంస్థల చట్టాన్ని అన్ని స్థాయిలలో పకడ్బందీగా అమలు జరపటానికి ఒక సలహా మండలిని నియమించటానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ అంజయ్య తమ ప్రసంగంలో వెల్లడించారు.

తైవాన్‌పై చైనాతో రాజీ తగదు: ఫోర్డుపై రిపబ్లికన్ వర్గాల వత్తిడి

న్యూయార్క్, మే 11: తైవాన్‌ను ప్రత్యేక దేశంగా పరిగణించి దాని భద్రతకు యికపొడటకూడ అమెరికా బాధ్యత వహించాలనీ, ఈ విషయంలో చైనాను సంతృప్తి పరచే కొత్త ఏర్పాట్లు వేటినీ అంగీకరించరాదనీ అమెరికా పాలకపక్షమైన రిపబ్లికన్ పార్టీలోని కన్సర్వేటివ్‌లు ఫోర్డ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు.

అమెరికన్ కాంగ్రెస్‌లోని మిగిలిన వర్గాల కన్నా కన్సర్వేటివ్ రిపబ్లికన్‌లకు ఎక్కువ పలుకుబడి వుంది. వర్తమాన సంవత్సరంలో అధ్యక్షుడు ఫోర్డ్ సంకల్పించిన చైనా ర్యటనను నిరసించాలి కూడా ఈ వర్గం వారు గట్టిగా సలహా యిస్తున్నట్లు తెలుస్తున్నది. అంతేకాక తైవాన్‌లో అమెరికాకు గల ఒప్పందాల విషయం శ్రీ ఫోర్డ్ చైనాతో కొంత రాజీపడటానికి సిద్ధపడితే అమెరికా అధ్యక్షపదవికి జరుగనున్న ఎన్నికలలో ఆయనకు తమ మద్దతు వుండక పోవచ్చునికూడ కొందరు రిపబ్లికన్‌లు బెదిరిస్తున్నారు.

మెప్పు సంపాయించటానికి అధ్యక్షుడు ఫోర్డ్ వారికి కొన్ని కొత్త మినహాయింపులు యివ్వటానికి మొగ్గుతీరనివారు అనుమానిస్తున్నారు.

గ్రామీణ జీవన ప్రమాణం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

బొంబాయి, మే 11: మన నగరాలను నందనవనాలుగా తీర్చిదిద్దటానికి ఉత్తమ మార్గం ఒకటి వున్నదనీ, మన గ్రామాలను నివాసయోగ్యం చేయుట యిందుకు దోహదం కలిగించవచ్చునని ఆరోగ్యమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ బొంబాయి నగరమధ్య భాగంలోని బిర్లా కేంద్రంవద్ద మహానగర ప్రాంతపు అభివృద్ధికి సంబంధించిన అధికార సంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఈ సంస్థ యొక్క స్థాపన గురించటంపలన వెనుకబడిన ప్రదేశం కినిన అవసరాలు, గ్రామీణ ప్రాంతాల కార్యక్రమాలను చేపట్టిందని ఆయన వివరించారు.

ఉద్యోగావకాశాలు సమకూర్చటానికి, ప్రజలను శాశ్వత ప్రాతిపదికపై ఆస్తిపాస్తులు కల్పించటానికి గ్రామీణ జీవన ప్రమాణాలను పెంపు చేయటానికి యీ కార్యక్రమాలు ఉద్దేశించబడ్డాయని శ్రీ సుబ్రహ్మణ్యం సెలవిచ్చారు.

నగరాలకు జనం ప్రవాహంగా వచ్చివడుతున్నందుకు అక్కడ లభించే సేవలపై వత్తిడి పెరిగింది వున్న సదుపాయాల వాణ్యతగూడా దిగజారిపోయిందనీ ఆయన తెలిపారు.

60 లక్షల జనాభాగల బొంబాయి మహానగరం ప్రజలకు పౌర నిర్వహిస్తున్న మొత్తం ఆర్థిక కార్యకలాపాలకు సేవ చేయాలంటే సమర్థంగా పనిచేయటం అవసరమని ఆర్థికమంత్రి తెలుపుచేశారు, ఇది నగర ప్రజలకు మాత్రమేకాక యావద్భారత దేశానికి ముఖ్యమన్నారు.

మన మహానగరాలు తమ అభివృద్ధి కార్యక్రమాలను రావలసిన పెట్టుబడిని స్వయంగా సమకూర్చుకోగలస్థితిలో వుండాలి గాని బయటి సహాయంపై అంతగా ఆధారపడరాదని ఆయన సలహా యిచ్చారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

వ్యభిచార గృహంగామారిన బాలికానికేతన్!

అక్బ, మే 11: స్థానిక బాలికా నికేతన్‌కి చెందిన పూర్ణిత అనే 18 ఏళ్ల అమ్మాయి మీద అత్యాచారం జరిగిందని ఉత్తరప్రదేశ్ విధాన సభలో పెద్ద రభస జరిగింది. సాంఘిక సంక్షేమశాఖ నిర్వహించ ఈ బాలికా నికేతన్ శుద్ధ వ్యభిచార గృహంగా తయారయిందని ఆ శాఖను దుయ్యబట్టారు.

పూర్ణిత ప్రస్తుతం మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతున్నది. పరీక్షించిన ఒక డాక్టరు పూర్ణితను కన్యగానే తన రిపోర్టులో పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి మోహిసా కిద్వాయ్ ప్రమేయంతో జరిగింది.

తర్వాత మరో ముగ్గురు లేడీ డాక్టర్లు పూర్ణితను పరీక్షించారు. ఈపరీక్షలో కూడా పూర్ణిత కన్య అనే తేలింది.

సాంఘిక సంక్షేమశాఖ నిర్వహించే బాలికా నికేతన్‌లో అక్రమాలు జరగడంలేదని ఈ ఉదంతం ఎల్లా తెలియ వస్తున్నది.

(పి. టి. అయ్.)

ప్రకాశం జిల్లా పరిషత్ అధ్యక్ష ఎన్నిక వ్యవహారం ఎ.ఐ.సి.సి. దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 11: ప్రకాశంజిల్లా పరిషత్ అధ్యక్ష ఎన్నికలో, అధికార కాంగ్రెస్ అభ్యర్థి వోటమి గురించి, అఖిల భారత కాంగ్రెస్ సంఘం సమగ్రంగా దర్యాప్తు చేయాలని, శాసనసభ్యుడు శ్రీ ఎం. నాసర్‌బేగ్ (కాంగ్రెస్— మార్కాపురం) నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్‌లో 40 మంది సభ్యుల్లోనూ 36 మంది కాంగ్రెస్‌వాదులుకాగా ఇద్దరు సి. పి. ఐ, ఒక ఇండిపెండెంట్ కాంగ్రెస్‌కు మద్దతు యిచ్చినప్పటికీ, అధికార అభ్యర్థి వోడిపోవడం ఆశ్చర్యకరంగావుందని శ్రీ నాసర్ బేగ్ విలేకరులతో మాట్లాడుతూ పేర్కొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి వోటమికి రాష్ట్ర స్థాయి నాయకులలో కొంతమంది బాధ్యత వుందని ఆయన ఆరోపించారు.

లోగడ శ్రీ పి. వి. నరసింహారావును పదవీచ్యుతిని చేసిన శక్తులే, ఇప్పుడు ప్రకాశం జిల్లా పరిషత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి వోటమికి కృషి చేశాయని ఆయన తెల్పారు.

పరిషత్ అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ పి. చెంచయ్య, తమ నిజయం ప్రజాస్వామ్య శక్తుల నిజయమని చేసిన ప్రకటనను శ్రీ నాసర్‌బేగ్ ప్రస్తావించి, ధనరాసులు ఈ ఎన్నికలో తమ శక్తిని నిరూపించాయని, ఫిర్యాదు చేశారు. ఈ ఎన్నిక ప్రతిపక్షశక్తుల విజయమని, కాంగ్రెస్‌లో క్రమశిక్షణా రాహిత్యానికి నిదర్శనమని శ్రీ నాసర్‌బేగ్ వివరించారు.

మార్కాపురం, గిద్దలూరు తాలూకాలను పూర్వం కర్నూలుజిల్లాలో వుండగా, రాజకీయ ప్రాతినిధ్యంలో చిన్నచూపుచూపేసారని, కొత్త జిల్లాలోకి వచ్చినప్పటికీ, అదే పరిస్థితి కొనసాగుతున్నందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల విశిష్టత

హైదరాబాదు, మే 11 : పరిశ్రమలలో ప్రముఖాలు ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో వివరిస్తాయంటే వున్నదనీ రాష్ట్ర పరిశ్రమల చీఫ్ ఇన్స్‌పెక్టరు శ్రీ కె. నరసింహరాజు నేడిక్కడ అన్నారు.

ఎగువ అస్సాంలో తుఫాను భీభత్సం

గౌహతి, మే 11 : ఎగువ అస్సాంలోని లఖిమ్‌పూర్ జిల్లాలో యివాళ మధ్యాహ్నం సంభవించిన తుఫాను తీవ్ర కారణంగా అనేక ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయి. అనేక గ్రామాలు కూలిపోయాయి.

డిప్యూటీ కమిషనర్ కోర్టు వున్న భవనం నేలమట్టమైంది. పంటలు విపరీతంగా దెబ్బతిన్నాయి.

ప్యాసింజర్‌తో షంటింగ్ బోగీలు ఢీ: 8 మంది మృతి

పాట్నా, మే 11: షంటింగ్‌చేయబడుతున్న గూడ్సు బోగీలు మొగల్‌సరాయ్ ప్యాసింజర్‌ను గుద్దుకున్న ఫలితంగా సంభవించిన ప్రమాదంలో ఎనిమిది మంది మరణించగా 18 మంది గాయపడ్డారు.

ఈ ప్రమాదం యిక్కడికి దాదాపు 12 కిలోమీటర్ల దూరంలో యివాళ సాయంత్రం సంభవించింది.

ఇక్కడికి అందిన సమాచారాన్ని అనుసరించి 339 నెంబర్ ఎగువ ప్యాసింజరులో అనేకమంది ప్రయాణీకులు ఫుట్‌బోర్డులపై ప్రయాణం చేస్తున్నారనీ, షంటింగ్ బోగీలు వచ్చి ప్యాసింజర్‌ను గుద్దుకోగానే వారిలో అనేకులు క్రిందపడ్డారనీ తెలుస్తున్నది. క్రిందపడిపోయిన వారిలో అయిదుగురు అక్కడికక్కడే మరణించారు. మరి ముగ్గురు ఆతరువాత మరణించారు.

వీరు కాక గాయపడిన 18 మందిలో 12 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

ప్రమాదం దానాపూర్ రైల్వేస్టేషన్‌లో సంభవించింది. ప్రమాదం వల్ల రైలుమార్గం దెబ్బ తినలేదని అధికారులు వెల్లడించారు.

పత్రికా వ్యాపారుల సమస్యలు

హైదరాబాదు, మే 11 : హైదరాబాదు పత్రికల విక్రయ దారుల సంఘం నేడిక్కడ సమావేశమై ఈ విక్రయదారుల సమస్యలను గూర్చి చర్చించింది.

శ్రీ గులాబ్‌చంద్ విజయ వర్షీయ అధ్యక్షత వహించారు.

పత్రికలయజమానులు వాటిపై తమకిచ్చే కమీషన్‌ను పెంచాలనీ, అమ్మకానికి ఎక్కువ కాపీలసరఫరా చేయాలనీ పత్రికల విక్రయదారులు కోరుతున్నారు. ఈ కోర్కెలసాధన కోసం ఇటీవలనే ఏర్పడిన సంఘం త్వరలోనే మళ్లీ సమావేశమై ఒక కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

నక్సలైట్ల ఉరితీతపై తుదిక్షణంలో హైకోర్టు స్టే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 11: హత్యా నేరంపై నేటి తెల్లవారు రూమున ఉరితీయబడవలసిన నక్సలైట్లు శ్రీ కిష్టాగౌడ్, శ్రీ భూమయ్య అదృష్టవశాత్తు రెండవ పర్యాయం మరణాన్ని తప్పించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ ఉరితీతను ఆఖరుక్షణంలో తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ నిర్ణయం చేసినందువలన ఇది సాధ్యమయింది.

కారుణ్య దృష్టిలో వీరిరువురికీ ప్రాణభిక్ష పెట్టమని కోరే విజ్ఞప్తిని రాష్ట్రపతి తిరస్కరించిన కారణంగా, నేటి తెల్లవారు రూమున 4 గం. లకు వారిని ఉరితీయడానికి ముషీరాబాద్ జైలులో అన్ని ఏర్పాట్లు జరిగాయి. వారిరువురి నేత్రదాన నిర్ణయానుసారం కంటిచైద్యుని ఏర్పాటుకూడా అయింది. అయితే ఇదే సమయంలో సరోజ వైపున శ్రీ సి. వెంకటకృష్ణ నాయకర్యాన కొందరు స్థానిక న్యాయవాదులు ఈ నక్సలైట్ల ప్రాణాలను రక్షించడానికి కంకణం కట్టుకుని అర్ధరాత్రి వేళ హైకోర్టును కదిలించారు. రాష్ట్రపతి నిర్ణయం నిందితులకు అధికారికంగా అందలేదనీ, అందువలన రాజ్యాంగం ప్రకారం వారికి వున్న హక్కులను ప్రభుత్వం ఉల్లంఘించడం జరిగినదనీ న్యాయవాదులు తమ దరఖాస్తులో వాదించారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 482వ సెక్షన్ క్రింద వున్న అధికారాలను అనుసరించి హైకోర్టు వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు అర్థించారు.

హైకోర్టు డివిజన్ బెంచ్‌గా వ్యవహరించిన న్యాయమూర్తులు శ్రీ ఎ. చిన్నపరెడ్డి, శ్రీ ఎ.గింగాధరరావు గారలు ఆదరభాస్తును న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి నివాస భవనంలో స్వీకరించి, మరణశిక్షి ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేయమని ఆదేశం ఇచ్చారు. ఈ దరఖాస్తును న్యాయమూర్తులు మే 13వ విచారణ చేస్తారు. ఈ ఆదేశాన్ని హైకోర్టు ఉన్నతాధికారి ఒకరు స్వయంగా తీసుకుని వెళ్లి జైలు సూపరింటెండెంట్‌కు మరికొంతసేపట్లో ఉరితీత కార్యక్రమం అనుకు జరుగనుందగా అందజేసినట్లు జైళ్ల శాఖ అధికారి ఒకరు చెప్పారు. ఈ సమయంలో, మొదటి సారి నలు గురు సిబ్బందితో రాష్ట్ర ప్రభుత్వ జోక్యంలోనూ, రెండవసారి నేటి తెల్లవారు జామున హైకోర్టు జోక్యంలోనూ ఉరితీయడం ఎక్కువసేపు తప్పుకున్నట్లు అయ్యింది. న్యాయవాదులు, ప్రజాసంఘం జరిగింది.

కాంగ్రెస్ అధ్యక్షునితో బహుగుణ చర్చలు

న్యూఢిల్లీ, మే 11 : ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ యివాళ యిక్కడికి వచ్చి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. కె. బారువాను కలుసుకొని మంతనాలు జరిపారు.

తన రాష్ట్రంలో నిర్వహించిన రాజకీయ సంక్షోభాలను గురించి ఆయన కాంగ్రెస్ అధ్యక్షునితో చర్చించినట్లు తెలుస్తున్నది.

చర్చల అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ బహుగుణ కేంద్ర నాయకుల మార్గదర్శిత్వానికై తామిక్కడికి వచ్చామని చెప్పారు. ఆయన రేపు ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకోవచ్చు.

ఇదిలా వుండగా కేంద్ర ఉపమంత్రులు శ్రీ కేదార్‌నాథ్‌సింగ్, శ్రీ జడ్. ఆర్. అన్సారీ, శాసనపరిషత్ సభ్యుడు శ్రీ రామేంద్రవర్మ యివాళ శ్రీ బారువాను కలుసుకొని లక్నోలోనూ, ఇతర నగరాలలోనూ తమ మద్దతు దార్లు హైరాన పెట్టుబడుతున్నారని ఫిర్యాదు చేశారు.

ఈ వ్యవహారాన్ని తాము పరిశీలించగలమని శ్రీ బారువా వారికి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో తలెత్తిన సమస్యకు పరిష్కారాన్ని సంప్రదింపుల ద్వారా సాధించాలే కాని బలబల ప్రదర్శన ద్వారా కాదని కేంద్ర పిప్పింగ్ రవాణాశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ యివాళ నారణాసిలో అన్నారు.

అసంతృప్తివాదులుగా పేర్కొనబడుతున్న వారు చేసిన ఆరోపణలకు వేరే ఉద్దేశాలు వున్నా, ప్రజాక్షేమమే ధ్యేయంగా వాటిని అర్థం చేయరానికూడ శ్రీ దీక్షిత్ అభిప్రాయపడ్డారు.

గోదావరీ జలాల వివాదంపై ముఖ్యమంత్రులసభ వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 11: గోదావరి జలాల విషయంలో రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం మే 15న ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్‌రామ్, ఆ సమావేశాన్ని వాయిదా వేశారు. అఖిల భారత కాంగ్రెస్ సంఘం సభలు జరుగుతాయన్న ఉద్దేశంలో రెండూ కలసి వస్తాయనీ అభిప్రాయంలో ఈ సమావేశం అప్పుడు నిర్ణయం అయింది.

అప్పుడు సమావేశానికి రావడానికి ముఖ్యమంత్రులు సమ్మతి తెలిపినందువల్ల వాయిదా పడింది.

కృష్ణానదీ జలాల తగాదాలో జనరల్ సంఘం తీర్పుపై ఆయా రాష్ట్రాలు కోరిన వివరణలపై చర్చలు జరపడానికి అధ్యక్షత వహించారు.

ఆయా రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాలు జనరల్ సంఘం తెలియచేయాల్సి వుంటుంది. దాదాపు సంఘం ఖరారు నిర్ణయం జూన్ ఆఖరున చివరిలో ఆశించబడుతున్నది.

ముఖ్యమంత్రులు శ్రీ జలగం వెంగళరావు (ఆంధ్ర), గోదావరి జలాల తగాదా గురించి చర్చలు (ప్రత్యేకంగా తమ అంతరంగిక కార్యదర్శి శ్రీ కృష్ణ, పోలవరాప్రాజెక్టు, పి. డబ్ల్యు. డి. కార్యదర్శి శ్రీ మామిడి పూచిగోపాలకృష్ణ, ఏపీ ఇంజనీరు శ్రీ భాగవతులు గోపాలకృష్ణమూర్తి గారలతో నూట్లాడారు. గోదావరి కృష్ణా జలాల విషయంలో ఆంధ్రకు ఎట్టి అన్యాయం జరగరాదన్న దోరణితో రాష్ట్ర ప్రభుత్వం వుంది.

హైదరాబాదు, మే 11 : పొగుమాస్టర్ జనరల్ కార్యాలయం ముందు ఆ కార్యాలయంలో అదనంగా సర్దుబాటు 200 మంది ఉద్యోగులు తమను అధికారులు పీడిస్తున్నారంటూ నిరసనగా ఇవాళ "ధర్నా" జరిపారు.

క్రమబద్ధ పైన ఉద్యోగులకు సమానంగా తమను పన్నుచాలనీ, సెలవు, పింఛను సౌకర్యాలు తమకు కల్పించాలని వారు కోరుతున్నారు.

ఖనిజ సంక్షోభం రానున్నదా? ఐ.ఎల్.ఓ. నివేదిక వివరాలు

జెనీవా, మే 11: ఇంధన సంక్షోభంలో పాటు, ఖనిజాల సంక్షోభం కూడా ఎదుర్కోవల్సి వుంటుందా? ప్రపంచంలోని ఖనిజాలు అధికంగా ప్రజ్వరంచేసే బహురాష్ట్రాల సంస్థలు, ప్రపంచంలో 40 శాతం ఖనిజాలు ఎగుమతిచేసే దేశాలు అనుసరించే నిరాకరణవాదం ఇదంతా అధికమవడి ఊటుపడిన అంతర్జాతీయ కార్మికసంస్థ (ఐ. ఎల్. ఓ.) భావిస్తోంది.

సమాజ సంక్షేమాన్ని గురించి ప్రపంచ స్థాయిలో ఈ రెండు వర్గాలు పోర్టుకు దిగడం ఉచితం కాదు. అని హెచ్చరిస్తూ మింద రాయి అని ఐ. ఎల్. ఓ. నివేదిక ఒకటి హెచ్చరించింది.

పరిశ్రమాధికంగా అభివృద్ధి చెందిగవికాలు తమకు కావలసిన ఖనిజాలకై ఎక్కువగా మూలో ప్రపంచపాలు మీద ఆధారపడి ఉన్నాయి. వీటిని త్రవ్వకోసేందుకు కావలసిన పెట్టుబడి సంబంధిత పరికరాలు కలిసి నిర్మాణమవుతున్న అంతర్జాతీయ సంస్థలు మాత్రమే మనుకూర్చగల స్థితిలో ఉన్నాయి అని ఈ నివేదిక వివరించింది.

అంటే అయితే లభిస్తున్నదికి నిరుపయోగకరంగా అయిన ఇంగా ఖనిజాలకు సంక్షేమంచేయుకు పర్యవసానాలేవి. ఇప్పుడు ప్రపంచం సంఘం సమస్యలు సంఘాలు సంఘాలు పెర్చాలు చేయవలసివున్నాయి.

అదు మూడుమార్గాలుగా ప్రపంచ ఆలోచనా శక్తి దేశాలు సైనింగు ప్రయోజనాలు పాలో పెట్టుబడి పారి ప్రయోగాలు సంస్థల పెట్టుబడిదారు నిర్వహణాలు నిరసించి ప్రకటించాలి. 60వ పెట్టుబడి వ్యయం తగ్గుతూ ఆలోచిస్తోంది.

సమాజ నిర్మాణం : వార్తా పత్రికలకు గుజ్రాల్ పిలుపు

గ్వాలియర్, మే 11: సమాజానికి సరిపైన రూపుదేలు యిచ్చి తగు విధంగా నిర్మించటంలో వార్తాపత్రికలు నిర్మాణాత్మకమైన పాత్రను నిర్వహించాలని కేంద్రసమాచార మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ పిలుపు ఇచ్చారు.

ఒక స్థానిక వార్తాపత్రికా కార్యాలయంలో ఆదివారాలు వేలుగాడిన రోటరీ ముద్రణ యంత్రం నూటిపొట్టిన పేరువాయ ప్రసంగిస్తూ శ్రీ గుజ్రాల్ ఒక పత్రిక గొప్ప దనాన్ని నిర్ణయించవలసిన అది ఎన్ని కాపీలు అమ్ముడవుతున్నదన్న విషయం మాత్రమే కొలమానం కాదని అన్నారు. సమాచారాలను ప్రజలకు ఎంత సమర్థంగా అందచేయగలుగుతున్నదన్న విషయంపైనా ఆ పత్రిక గొప్పదనం ఆధారపడి వుండగలదని ఆయన అన్నారు.

ముసిలి గాంధి, లోకమాన్య తిలక్, లాలా లజపతిరాయ్‌లు స్థాపించిన పత్రికలపరంపరను ప్రస్తావించి శ్రీ గుజ్రాల్ ఈ పత్రికలలో దేశ స్వాతంత్ర్యానికి సంబంధించిన కొత్త భావాలు వుండేవనీ, అందువల్లనే ప్రజాదరణ పొందగలిగి యనీ అన్నారు, కాపీల సంఖ్య వల్లకాదనీ అన్నారు.

అ మ్మ కమునకు గాని దీర్ఘకాలిక అద్దెకు గాని
రాజేశ్వరి పల్వరైజరు అండ్ కంపెనీ, లక్ష్మి ఆగ్రో ఫాస్పెక్టైడ్సు
పిలుకూరు రోడ్డు — గుంటూరు—3.
1½ టన్నుల స్థర్థంలో 160 కె.డబ్ల్యు.ఎ. ఆల్టర్నేటర్లు, 60 హెచ్. పి. మరియు 15 హెచ్. పి.—2 బాటాట్లు, 1టన్ను కెపాసిటీ బ్లండరు, సింగిల్ పల్వరైజరు 36 అంగుళాలు, లేబొరేటరీ కలిగివున్నవి. బి. పౌడ్. పి. 10%. డి. డి. టి. 10% బెంటాథియాన్ 5%, కార్బారిల్ 10% మిక్సు చేయుటకు అన్ని లైసెన్సులు కలిగివున్నవి.
వివరములకు : తుమ్మలపాల వీరాస్వామి, మేనేజింగ్ పార్టనర్.
పిలుకూరు రోడ్డు, గుంటూరు—3. ఫోన్లు: 20086, 21502.

భారీ ఎత్తున ఆయుధోత్పత్తికి ఆరబ్ రాజ్యాలయత్నం

కెయిరో, మే 11 : ప్రధానంగా ఆయుధాలు సరఫరాకు భారత పెట్రోలు ఎగుమతికి గాను యుద్ధానికి భారీ ఆరబ్ పరిశ్రమలు పెట్టి ఆయుధ పరిశ్రమలు, పరికరాలు, ఇనుప్పు ఆరబ్ పరిశ్రమలు కూడా అంగీకరించాయి.

ఈ నాలుగు దేశాల అధికారులు కొన్ని నిబంధనలు దాటక పెట్టుబడిలో పెట్టుకు ఈ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఒక ఖర్చుతోపాటు సంబంధిత పరిశ్రమలు పెట్టాలని నిర్ణయించారు. ఈ పరిశ్రమలకు సంబంధించిన కార్యాలయం కెయిరోలో ఏర్పడుతుంది.

అరబ్ దేశాలు కొన్ని సంవత్సరాలు అలోచించి, దేశాలు ఒకటిపై ఒకటి ఆధారపడి ఆయుధాలు తయారుచేస్తున్నాయి. ఇప్పుడు ఆరబ్ పరిశ్రమలు పెట్టి ఆయుధాలు తయారుచేయడం ఇప్పుడు ఆరబ్ పరిశ్రమలు

ఉచితం!

మీ ఇంటి వద్దనే ఉండి రు. 54 లక్షల ఈ క్రింది ఏ వస్తువునైన పొందండి. ప్యాకింగ్, పోస్టేజి ఉచితం. ఏ గ్రామానికైన, పట్టణానికైన పంపబడుతుంది. ఆమోదము లేకుండిన డబ్బు వాపసు. •ఒక టెరికాట్ పాంట్ లేక షర్టు పీస్ •ఒకఉలన్‌కోట్‌పీస్ • మూడుబెడ్‌షీట్లు (మద్రాసు) •శక్తివంతమైన సిమాడియం టేప్‌హెడ్ (బ్యాన్సిస్టరుపోటోగ్రఫీ కెమెరా (వికాస్) •3బాండ్ ఆల్‌వరల్డ్‌నవర్‌పుల్ బ్యాన్సిస్టరు 128 ఒకఫౌంటన్‌కుక్కర్ రు 160. ప్రతి పార్సిల్‌లో ఒకకుటిలబహుమతి. ఇంగ్లీషు,హిందీలోఆర్డరుపంపండి.

MafatLal Enterprises (APM)
Post Box No. 1274, Delhi-6

ఏజంట్లు కావలెను

మా కార్పెట్లు, బెడ్‌షీట్లకు ఆర్డర్లు బుక్‌చేయుటకు కమిషన్‌ఏజెంట్లు కావలెను.

ప్రాయండి. Sree Madhavya Carpet Works, Bhavani Post, via Erode.

హోమియోపతి

హోమియోపతివైద్యవిధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు:— ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ, (సెకండ్‌ఫ్లోర్) 3/186, మౌంట్ రోడ్, మద్రాసు — 600002.

గ్రామ పంచాయతీ కార్యాలయము, భద్రాచలం.

ROC No. A 120/75 dt. 7-5-75.

టెండరు నోటీసు

గ్రామ పంచాయితీ భద్రాచలంనకు యీక్రింద తెలుపబడిన సామాను 1975.76 సంవత్సరమునకు సప్లయి చేయుటకు గాను, గ్రామపంచాయితీ కార్యనిర్వాహకాధికారి గారిచే ది. 22—5—75 మధ్యాహ్నము గం. 4—00ల వరకు సీలువేసిన టెండరు కోరబడుచున్నవి. అదేరోజున మధ్యాహ్నము గం 4—30 లకు టెండర్లు తెరవబడును. ప్రతి టెండరు దారు ప్రతిపైనను చూపబడిన విధముగా టెండరు డిపాజిటు గ్రామ పంచాయితీ నిధికి జమ చేయవలెను. ఏ ఒక్క టెండరునాగని అన్ని టెండరు గాని గ్రామపంచాయితీచే ఎట్టి కారణము చూపకయే నిరాకరించుటకు అధికారము కలిగియున్నది. మిగిలిన వివరములు కార్యాలయము పనివేళ సమయములలో తెలుసుకొనవచ్చును.

సీరియల్ నెం.	పని పేరు	కట్టవలసిన డిపాజిట్టు.
1.	1975—76 సంవత్సరమునకు సేప్షనరీ సామాను సప్లయి చేయుట	రూ. 50
2.	1975—76 సంవత్సరమునకు ప్రజారోగ్య శాఖ సామాన్లు సప్లయి చేయుట.	రూ. 50
3.	గ్రామ పంచాయితీ రెబ్బిష్ బండి రిపేరు చేయుట	రూ. 25

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
గ్రామ పంచాయతీ కార్యాలయము, భద్రాచలం.

దక్షిణ మధ్య రైల్వే

నోటిఫికేషన్

అంటునగరములు మరియు హుపురా మధ్య ప్రయాణపు కాలమును తగ్గించు ముద్దేశ్యముతోను, ప్రయాణ కాలమును ఒక రాత్రికి తగ్గించుటకును యిప్పటి నం. 45/46 హుపురా—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ యొక్క పద్ధతిని మార్చి. తేది 16 మే 1975 నుండి వేగముగా నడపుటకు నిర్ణయము తీసికొనబడినది.

ఉద్దేశింప బడిన రి—అర్రెంజ్‌మెంట్ యొక్క ముఖ్యమైన వివరములు యీ క్రింది విధముగా వుండగలవు.

సికింద్రాబాద్ మరియు హుపురా మధ్య 5 సరాసరి పెట్టెలను నం. 6/5 క్విక్ ఎక్స్‌ప్రెసునకు తగిలించి వానిని తిరిగి విజయవాడ వద్ద తే. 16—5—75 నుండి విజయవాడ మరియు హుపురా మధ్య నడుపు నం. 46/45 ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు తగిలింప బడును. పైన తెలిపిన 5 కోచీలు కాకుండా, ఒకటవ తరగతి మరియు రెండవ తరగతి కలిసిన ఒకపెట్టె, ఒక రెండవ తరగతి మూడు అరల స్లీపర్ మరియు విజయవాడ హుపురాలమధ్య సామగ్రి మరియు బ్రేక్‌లతో కూడిన ఒక రెండవ తరగతి పెట్టె ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు వుండగలవు. ఇవికాకుండా విజయవాడ మరియు వాల్తేరు మధ్య ఒక రిజర్వేషన్‌లేని ఒక రెండవ తరగతి పెట్టె ఒకటి ఈ ఎక్స్‌ప్రెస్ బపడ్లతో నడుపబడును.

విజయవాడ మరియు వాల్తేరు/హుపురాల మధ్య నడుపు నం. 45/46 ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌ల ప్రయాణ కాలముల పట్టీ యీ క్రిందివిధముగా వుండగలవు.

46 ఎక్స్‌ప్రెస్			45 ఎక్స్‌ప్రెస్	
12—45	పోక	విజయవాడ	రాక	13—15
13—47	రాక	ఏలూరు	పోక	11—55
13—55	పోక		రాక	11—45
14—40	పోక	తాడేపల్లిగూడెం	పోక	10—55
15—05	రాక	నిడదవోలు	పోక	10—30
15—10	పోక		రాక	10—25
15—45	రాక	రాజమండ్రి	పోక	9—50
16—00	పోక		రాక	9—35
16—52	రాక	పిఠాపురం	పోక	8—35
17—00	పోక		రాక	8—25
18—00	రాక	తుని	పోక	7—30
18—08	పోక		రాక	7—20
19—03	పోక	అనకాపల్లి	పోక	6—23
20—00	రాక	వాల్తేరు	పోక	5—45
20—25	పోక		రాక	5—20
16—10	రాక	హుపురా	పోక	9—05

తేది 15—5—75 నుండి హైదరాబాద్ నుండి మరియు తేది 17—5—75 నుండి విజయవాడనుండి రెండు ఫాస్ట్ పాసింజర్ రైళ్ళను యీ క్రింది తెలిపిన పట్టీలో విధముగా వుండగలవు.

నెం. 331 హైదరాబాద్—విజయవాడ పాసింజరు			నెం. 332 విజయవాడ—హైదరాబాద్ పాసింజరు	
19—10	పోక	హైదరాబాద్	రాక	10—15
19—50	రాక	సికింద్రాబాద్	పోక	9—35
20—15	పోక		రాక	9—15
00—10	రాక	కాజీపేట	పోక	2—30
00—35	పోక		రాక	2—00
08—00	రాక	విజయవాడ	పోక	19—00

ఇందువలన యీ క్రింది మార్పులు చేయబడును.

(1) ప్రస్తుతము నెం: 7/8 వాల్తేరు—హైదరాబాద్ గోదావరి ఎక్స్‌ప్రెస్‌లకు భువనగిరి, జనగాం మరియు మహబూబాబాద్‌నందు యేర్పాటు చేయబడిన స్టాప్‌జీలు 16 మే 1975 నుండి తొలగింపబడును.

(2) ఇంతవరకు నెం: 46 ఎక్స్‌ప్రెస్/ 339 పాసింజరు మరియు నెం: 342 పాసింజరు/ 45 ఎక్స్‌ప్రెస్ వెంట నడుపబడుచున్న మొదటి మరియు రెండవ తరగతి హైదరాబాద్—భద్రాచలం బైకాంపో జట్ (తూ కోచి యుకమోడ హైదరాబాద్‌వైపునుండి తేది 15—5—75 మొదలుకొనియు, భద్రాచలం రోడ్ నుండి 17—5—75 మొదలుకొనియు నెం: 331/339 మరియు 342/ 332 పాసింజరు రైళ్ళకు జంటింపబడి, ప్రయాణం చేయును.

(3) ఎస్‌జి 1 / జిఎస్ 2 సికిందరాబాదు—మటిశేశ్వర్ పాసింజరు రైళ్లు 18—5—75 తేదీమొదలు సికిందరాబాద్ మరియు మవులాలీల మధ్య మాత్రమే ప్రయాణంచేయును.

(4) ప్రస్తుతం వాల్తేరు మరియు న్యూఢిల్లీల మధ్య నెం: 45/15 మరియు 16/46 ఎక్స్‌ప్రెస్‌లతో నడుపబడుచున్న బై —పీక్ 3 టయర్ స్లీపర్ కోచీ నెం: 7 గోదావరి ఎక్స్‌ప్రెస్/ నెం: 15 జి. టి. ఎక్స్‌ప్రెస్ మరియు నెం: 16 జి.టి. ఎక్స్‌ప్రెస్/ 4 మద్రాసు—హుపురా మెయిలు వెంట, విజయవాడవద్ద మార్పుదలలో నడుప బడును.

ఈ యేర్పాటు వలన వాల్తేరు—న్యూఢిల్లీ వయనించవలసిన మొత్తము ప్రయాణ కాలము చాల వరకు తగ్గింప బడును.

ఈ రైలు వేళల విషయమై ప్రయాణికులు, ఆయా రైల్వే స్టేషన్ మాస్టరు ద్వారా తెలిసికొన గోరడమైనది.

పనికి సంబంధించిన రిజర్వేషన్ నూమూలు ప్రకారము స్పేషనులందు చేయబడును.

చీఫ్ ఆపరేటింగ్ నూపరింటెండెంట్
సికిందరాబాదు.

Pub 92/75—76

ఉద్యోగులు-ఉద్యోగాలు

విజయవాడ, మే 11: వాణిజ్యం, సరుకుల పన్ను రణల డైరెక్టరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాపారం పన్నులను డైరెక్టరు శ్రీ ఆర్. సి. పాండే, ఐ. ఏ. ఎస్, నేడిలు భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ఉంచ బడ్డారు. ఆయన ఈ పదవిలోనుండి విడుదల కావడానికి ప్రభుత్వం (రక్షణశాఖ) యాక్టు సెక్షన్ 27 ఎ ప్రకారం కేంద్రం నిర్ణయించిన ప్రకారం ఆయనను విడుదల చేయవలసి వుంటుంది. శ్రీ టి. ఎస్. రాజేంద్రప్రసాద్ ఐ. ఏ. ఎస్. మళ్ళీ ఉత్తరువులు జారీ చేయబడేంతవరకు ఈ పదవి పూర్తి అదనపు బాధ్యతను స్వీకరిస్తారు.

హైదరాబాదు నగరంలోని పోలీసుశాఖ పదవు డ్యూటీ కమీషనరు (క్రైమ్) శ్రీ పి. జగన్నాథ్ మళ్ళీ ఉత్తరువులు జారీచేయబడేంతవరకు మే 8 నుండి గవర్నరుకు ఏ.డి.సి. గా నియమింపబడ్డారు.

మహబూబ్‌నగర్ అడ్వకేటు శ్రీ వి. భీమయ్య మహబూబ్‌నగర్‌జిల్లాకు ప్రభుత్వ ప్లీడరుగా మూడేళ్ళ కాలానికి నియమింపబడ్డారు.

అధ్యక్షులు శ్రీ ఎం. మహమూద్ అలీ పరూకీ మూడేళ్ళ కాలానికి మహబూబ్ నగర్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటరుగా నియమింపబడ్డారు.

శ్రీ ఎస్. వెంకటేశం, సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు.డి., నాగార్జునసాగర్ డాం సర్కిల్, విజయపురిసౌత్ బదిలీపై సూపరింటెండింగు ఇంజనీరు, సెంట్రల్ డివిజన్ భాగం, చీఫ్ ఇంజనీరు (ఇరిగేషన్) కార్యాలయం, హైదరాబాదుకు నియమింపబడ్డారు. సూపరింటెండింగ్ ఇంజనీరు, లఘుసీకరణ విభాగం, హైదరాబాద, శ్రీ ఎ. వి. రాఘవరాజు ఈ పదవి బాధ్యతనుండి విడుదలచేయబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిమండలికి డెప్యుటేషన్ మీద పంపబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., శ్రీ జి. ఎస్. వి. కొస్సును సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., గా తాత్కాలికంగా ప్రమోట్ చేశారు. ఈయనను శ్రీ వి.ఎస్. వెంకటేశం స్థానే సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ సర్కిల్, విజయపురి సౌత్, గా నియమించారు.

వైద్య. ఆరోగ్య సర్వీసుల డైరెక్టరేటు, కుటుంబనియంత్రణ విభాగం, హైదరాబాదు, అకౌంట్స్ ఆఫీసరు శ్రీ అబ్దుల్ కాశీంను బదిలీచేసి వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరేటు (మెయిన్ ఆఫీసు) లో అకౌంట్స్ ఆఫీసరుగా నియమించారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసరు శ్రీ ఎస్. మల్లికార్జున్‌ను ఈ బాధ్యతనుండి విడుదల చేశారు.

డా॥ రాధకృష్ణన్‌కు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సంతాపం

సుబాబూబ్‌నగర్, మే 11 : రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం సుబాబూబ్‌నగర్ శాఖ డి. శే. సర్వేపల్లి రాధాకృష్ణన్ మృతికి సంతాపాన్ని వెలిబుచ్చారు. రాధాకృష్ణ విజ్ఞాన భవన్‌లో జిల్లా సీనియర్ ఉపాధ్యాయుడు శ్రీ వి. రంగినాయకులు డి. శే. రాధాకృష్ణన్ చిత్రానికి పుష్పమాలను అలంకరించారు. శ్రీయుతులు వి. శంకరప్ప, సుబ్బుసుందరం, పి. వి. నరసింగరావు, ఫస్కా వసంతకుమార్ ప్రసంగించారు. సభకు శ్రీ వి. సంజీవరావు, అధ్యక్షత వహించగా శ్రీ టి. హనుమంతులు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

దుకాణాల సిబ్బంది వేతనాల సవరణకు మంత్రి అంగీకారం

హైదరాబాదు, మే 10 : రాష్ట్రంలో దుకాణాల ఉద్యోగుల వేతనాలను సవరించడానికి కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య అంగీకరించినట్లు ఆంధ్రప్రదేశ్ దుకాణాల ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ పి. వాసుదేవ్ ఇక్కడ ప్రకటించారు. (రక్షణపాడ) బోర్డు సర్యూలర్ ఎత్తివేయడం కేంద్రం నిర్ణయించినట్లే ఇక్కడా అమలుచేయవలసిందిగా కోరుతూ ఆయన ఈ మధ్య ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎస్. రాజేంద్రప్రసాద్ ఐ. ఏ. ఎస్. మర్యాదపూర్వకంగా కలుసుకుని వినతిపత్రం అందజేసారు. ఆయన ఈ విషయమై సానుకూల స్పందన ప్రకటించినట్లు శ్రీ వాసుదేవ్ తెలిపారు.

గాట్యుయిటీ స్కీంలో సర్వీస్ వెయిటేజీగా సర్టిఫికేట్ సమర్పించాలనీ, చట్టం ఎప్పుడు సందర్భ వ్యాయుస్థానం కావాలనీ, ఎనిమిది గంటల పని నిబంధన గట్టిగా అమలు చేయాలనీ, దుకాణాల ఉద్యోగుల వివాదాలను లేబర్ కోర్టు పరిధిలోకి తేవాలనీ, వీటితో బాటు వివిధ సమస్యలను అప్పటికీ కూడా త్వరలో పరిష్కరించాలనీ సమాఖ్య కోరుతున్నది.

ఈ సమస్యల పరిష్కారం గురించి చర్చలకు మే 13వ తేదీన కార్మికశాఖ అధ్వర్యంలో ఒక సమావేశం జరుగుతుందని శ్రీ వాసుదేవ్ చెప్పారు.

విజ్ఞాన శాస్త్రాల్లో ఉన్నతమైన కోర్సులు

ఆంధ్రవిశ్వవిద్యాలయంకృషి

కాకినాడ, మే 10: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఓషియనోగ్రఫీ, జియాలజీ, జియోఫిజిక్స్, వాతావరణానికి సంబంధించి విజ్ఞాన శాస్త్ర విభాగాలలో ఇరోధిక పరిశోధనకు వీలుగా కోర్సుల స్థాయి పెంచాలని ప్రయత్నిస్తున్నట్లు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఆర్. అప్పారావు మొన్న సాయంత్రం ఇక్కడ రోటరీక్లబ్బు సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

శాస్త్రజ్ఞులు, మేధావులు, విద్యావేత్తలు అంతర్జాతీయంగా ఏర్పడిన నూనె, తదితర ఇంధన శక్తి ప్రతిష్టంభనను ఎదుర్కొనడానికి తగిన ఆత్మవిశ్వాసం ధైర్య సాహసాలతో కృషిచేసి, సూర్య రశ్మి ద్వారా, అణుశక్తి ద్వారా నూతన ఇతర శక్తిని సాధించడానికి కృషి చేయాలని, ఇది మనవేత కాదనే మనస్తత్వాన్ని పర్యవసించాలని, విదేశీ సాంకేతిక పరిజ్ఞానం పై ఆధారపడక మనమే గొప్ప కార్యాలు నిర్వహించాలని అన్నారు. ఉపాధికి ఉపయోగపడేట్లు విద్యా వ్యవస్థాన్ని మార్చడానికి విశ్వవిద్యాలయం ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు. దేశంలో ఉత్తమమైనదిగా పరిగణింపబడుతున్న పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. 20 లక్షల ఎకరాల భూమి సాగుకు వీలయ్యే పోలవరం ప్రాజెక్టును గోదావరిపై నిర్మించాలని సూచించారు. (స్వ.వి)

కర్నాటక ముఖ్యమంత్రిపై అవినీతిఆరోపణలు: ప్రధానికి మిశ్రా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 10 : కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు సమర్పించిన వినతిపత్రంమీద తగినచర్య తీసుకోవలసిందిగా ప్రధానమంత్రికి సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా నేడు విజ్ఞప్తి చేశారు.

ఫిబ్రవరి 25 న ప్రతిపక్ష నాయకులు ప్రధానమంత్రికి వ్రాసిన లేఖలో ముఖ్యమంత్రిపై అవినీతి, ఆశ్రితపక్షపాతం ఆరోపణలకు సంబంధించిన రెండు సంఘటనలను గురించి ప్రస్తావించారు. ఆ లేఖను శ్రీ మిశ్రా నేడు పత్రికలవారికి విడుదల చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు ఎన్. జి. గోరే, ఎస్.ఎ. డి. అద్వాణీ, ఎ. బి. వాజపాయి, మిశ్రా, మహావీర్ త్యాగి, మధు లిమాయే, రబిరాయ్, పీలుమోడీలు ఈ లేఖపై సంతకాలు చేశారు.

ముఖ్యమంత్రి అల్లుడు డాక్టర్ ఎం. డి. నటరాజుకు బెంగుళూరు సమీపంలో స్వంత సాయభూమి 20ఎకరాలు మంజూరుచేయడం (శ్రీ అర్సు) కుటుంబానికి నగర అభివృద్ధి ట్రస్టుబోర్డు బెంగుళూరులో వాణిజ్య నివేశన స్థలాలు కేటాయించడాన్ని గురించి ఈ లేఖలో ప్రస్తావించడం జరిగింది.

ప్రతిపక్షాలు వ్రాసిన ఈ లేఖ తనకు అందినట్లుకూడా ప్రధాని సమాధానం వ్రాయలేదని శ్రీ మిశ్రా పత్రికల వారితో అన్నారు. ఈ పత్రిక గోష్ఠికి ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ కూడా హాజరయ్యారు.

ఈ సమస్యను పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రస్తావించాలని, ప్రతిపక్షాలు తలపెట్టినట్లు శ్రీ మిశ్రా తెలిపారు. ఈలోగా తాము ప్రధానమంత్రితో సమావేశం జరపగానికి ప్రయత్నించగలమన్నారు.

ప్రతి ధర పట్ల ప్రతి కొనుగోలు సంస్థ వైఖరి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, మే 10 : భారత ప్రతి సంస్థ ప్రతి రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడంలేదని లోక్‌సభలో చెయ్యబడిన విమర్శలు గురించి ఇక్కడ విచారించగా వర్తమాన మార్కెటు రేటుబట్టి ఎస్. సి. యు.—5 రకం ప్రతిని ప్రతి సంస్థ క్రయం చెయ్యడం వీనా ఆ సంస్థకు వేరే అధికారం ధారాదత్తం చెయ్యబడలేదని తెలుస్తున్నది.

కొద్దిరోజులలో ప్రతి ధర పెరిగే అవకాశం వున్నట్లు రైతు వర్గాలనుంచి విశ్వసనీయంగా తెలిసిందని, కేంద్రం ఇప్పటి మార్కెటు రేటుకంటె హెచ్చుధర నిర్ణయిస్తే లోగడ జరిగిన కోటాలకు ఆ రేటు లెక్కకట్టి చెల్లిస్తారా ? అని ప్రతి సంస్థ ఉన్నతాధికారవర్గాలను ప్రశ్నించగా ఈ విషయమై తమ కెట్టి ఉత్తరువులేదని, తాముకేంద్రం ఉత్తరువుల బట్టి నడుచుకోవలసినవారమేనని ఆ వర్గాల విశదం చేశాయి.

ప్రతికి కనిన ధరను త్వరగా నిర్ణయించవలసిందని హైదరాబాద్, ఢిల్లీని తరచు ఒత్తిడి చేస్తున్నట్లు ఇక్కడ అతి విశ్వసనీయంగా తెలిసిందని, ఢిల్లీ నిర్ణయం ఎప్పుడు రాగలదో చెప్పగలరా అని ప్రతిసంస్థ ఉన్నతాధికారవర్గాలను ప్రశ్నించగా ఆవిషయం తమకు తెలియదన్నారు.

ఆదోని, నంద్యాలలో రహస్య టెండరు పద్ధతివుందని, గుంటూరు జిల్లాలో కూడా ఆ పద్ధతి ప్రవేశపెడితే బాగా వుంటుందని ప్రతి సంస్థవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రతి సంస్థచే ప్రతి కొనుగోలు గురించి విరివిగా ప్రచారం జరగవలసిన ఆవశ్యకత వుందని ప్రతిసంస్థ భావించి ఈ విషయమై వ్యవసాయ శాఖకు సంబంధించిన విభాగానికి లేఖలు వ్రాసినట్లు కూడా విశ్వసనీయంగా తెలియవచ్చింది.

భారత ప్రతి సంస్థ క్రితంసంవత్సరంలో 91 కోట్ల రూపాయల వ్యాపారం చేసిందని, 1973—74 లో 3.10 కోట్ల రూపాయల లాభం గడించిందని, పన్నుల రూపేణా 2.79 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని అధికార రీత్యా తెలుస్తున్నది.

గుంటూరు, ప్రకాశంజిల్లాలలో ఈయేడు ఎస్. సి. యు. ప్రతి 3,00,000 బేళ్ల వరకు ఉత్పత్తి అయినట్లు అంచనా వెయ్యబడుతున్నది.

అనంతపురం రెవిన్యూ స్టోర్సు మరియు కల్చరల్ క్లబ్‌వారు ఈ నెల 4 న సంగీత నట శిరోమణి మానాపురం అమరనాథ్‌ని సన్మానించిన దృశ్యం. శాలువ కప్పుతున్నవారు అధ్యక్షులు డా. కొలకలూరి ఇనాక్. పళంతాంబూలాలు తట్టను చేపట్టి వున్నవారు శ్రీ మల్లేశ్వరయ్య, శ్రీ నాగిరెడ్డి. వెనక నిలబడినవారు లలిత సంగీత గాయకుడు కే. ఎ. రవూఫ్.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో కమ్యూనిస్టువ్యతిరేకులఆధిక్యం

న్యూఢిల్లీ, మే 11: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శికి నిన్న జరిగిన ఎన్నికల ఫలితాలు పూర్తిగా తెలియవచ్చిన మీదట పార్టీలో కమ్యూనిస్టు వ్యతిరేక వర్గం వారిదీ, మధ్యస్థులదీ పైచేయి అయినట్లు నిరూపణం విదితమైంది.

లోక్‌సభ నుండి ఎన్నికైన ఐదుగురు మంత్రులో ఆరుగురిని స్వతంత్రపార్టీవారూ సోషలిస్టుపార్టీవారూ కూడ బలపరిచారు కమ్యూనిస్టు వ్యతిరేక అనుకూలభావాలుగల ఈ రెండు పార్టీలూ క్రిందటేడు రద్దు చెయబడినా వాటి సభ్యులుమాత్రం విడిపడి గానూ, వేర్వేరుగానూ చురుకుగా తమ పని చేయుచునే వున్నారు.

గెలిచిన నిన్నటి పదిమందిలో నలుగురికి స్వతంత్రపార్టీ మద్దతు వుంది. సోషలిస్టుపార్టీ మద్దతు వుంది. మిగిలిన ముగ్గురికీ ఏ పార్టీ వారి మద్దతూ లేదు ఎన్నికైన వారి పేర్లు శ్రీ మూలీచంద్ దాదా (220 వోట్లు) శ్రీ శంకరరావుజాదవ్ సింగ్ (212) శ్రీ ఆర్. ఎస్. పాండే(188), శ్రీ జటిన్ గగోయి (182) శ్రీ కార్తిక్ పోరాస్ (181). శ్రీ అర్జున్‌సింగ్ (176), శ్రీ పి. యుసుమతి (164) శ్రీ వసంత్ సాఠే (162) శ్రీ పురుషోత్తం కౌశిక్ (156), శ్రీ పరాశర్ (155) శ్రీ భాటియా (153) శ్రీ కె. గణపతి (148) శ్రీ పి. సెంకట సుబ్బయ్య (140) శ్రీ జమీలుర్ రహమాన్ (137) శ్రీ పి. ఎస్ మజీద్ (136), శ్రీ పరిపూర్ణానంద పైనూలి (136) పోటీపడినవారిలో ఆరుగురు స్వతంత్రపార్టీకు చెందిన శ్రీ స్టీఫెన్ నిన్న ఆదు ప్రత్యర్థి శ్రీ సంపూర్ణసింగ్‌పై 117 వోట్లు ఎక్కువ సంపాదించి ఘనవిజయం సాధించి ఎన్నికైనారు.

పెద్దనగరాల్లో పటిష్టమైన పంపిణీవ్యవస్థ

అహ్మదాబాద్, మే 11: మూడున్నర లక్షల పైచిలుకు జనాభాగల నగరాలలో వినియోగదారుల సహకార సంఘాలద్వారా పంపిణీ యంత్రాంగాన్ని పటిష్టం చేయటానికి ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర పరిశ్రమలు, పౌరసరఫరాలశాఖ సహాయమంత్రి శ్రీ ఏ. పి. జార్జ్ యిక్కడ జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య అహమదాబాద్ శాఖ ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పుకొచ్చారు.

పిల్లల పాలడబ్బాలు, అగ్గిపెట్టెలు, రేజర్‌బ్లేడ్లు, వనస్పతి, బ్యాటరీ సెల్స్ లాంటి కొన్ని అత్యవసర వస్తువుల ఉత్పాదనలో బంగారం, వినియోగదారుల సహకార సంఘాలద్వారా పంపిణీకి కేటాయించటానికి యిటీవల నిర్ణయం జరిగిందని ఆయన చెప్పారు.

సహకార సంఘాలకు సోడాయాష్‌లాంటి కొన్ని ముఖ్యమైన వస్తువుల కేటాయింపుకు పెంచించటానికి గూడా నిర్ణయించబడిందని ఆయన తెలిపారు.

వీలునామా విచారణనోటీసు

విల్ కేస్ నెం. 2 of 1975

గుంటూరు జిల్లా తెనాలి తాలూకా దుగ్గిరాల సబ్ డి.దుగ్గిరాల గ్రామ కాపురస్తురాలు కోట వెంకటసుబ్బారావుగారి భార్య వెంకటరత్నమ్మ 30—10—74 వ తేదీన బకవిల్లు వ్రాసినదనిన్ని సదరు విల్లులో దుగ్గిరాల గ్రామం తాలూకు తనకు గలది. సి. 345ఏ3రులో 7250 చ. టం. స్థలం. యున్నూ అందులో ల. నెం. 1103 రు. గల ఒక డాబాయున్నూ పూరిల్లున్నూ, తన తదనంతరం తన ప్రేమవుత్రికి అయిన ఆలపాటి సుబ్బారావు గారి భార్య వెంకట మహాలక్ష్మికి స్వాధీనపరుచుకొని జీవిత కాలం వరకు ఆనుభవకులుగ నున్ను ఆమె తదనంతరం తమ పుత్ర పుత్రికా సంతానంకు చెందులాగున వ్రాయించి 31—10—74వ తేదీన మరణించినారనిన్ని సదరు వీలునామా రిజిస్టరు చేయు నిమిత్తమై దుగ్గిరాల గ్రామ కాపురస్తురాలు అలపాటి సుబ్బారావుగారి భార్య వెంకటమహాలక్ష్మి 8—5—75 వ తేదీన యీ ఆఫీసులో దాఖలుచేసియున్నది. కావున సదరు విల్లును గురించి విచారించి రిజిస్టరు చేయుటకు ఆక్షేపణఉన్నవారు యీ ఆఫీసులో 10—6—1975 వ తేదీన నగలు 11 గంటలకు తగు సాక్ష్యాధారములతో హాజరై తమ ఆక్షేపణలు తెలియనగు కొనవలెను.

దుగ్గిరాల, పి. ఎస్. రావు,
తేది 8. 5. 75. సబ్ రిజిస్ట్రారు.

కావలెను

1. కాంటీపురంలో త్వరలోనే ప్రారంభించు ప్రాచ్యభాషా కళాశాలలో పనిచేయుటకు అతి సమర్థులైన, అర్హులైన ప్రొఫెసర్లు, లెక్చరర్లు, పోస్టు గ్రాడ్యుయేట్ లేక సమానమైనడిగ్రీ అర్హతలలో, ఇంగ్లీషు, తమిళం, అడ్వాన్స్‌డ్ సంస్కృతం, అడ్వాన్సుడు హిందీ, ధర్మశాస్త్రములు, దర్శనములు, పురాణాలు, ఇతిహాసాలుఫిలిజ్యోతిషం, ఎసెనాలిక్స్ సాటిలేకల్ సైన్సు కామర్సు, హిస్టరీ బోధించుటకు కావలెను. ప్రాచ్యభాషలలో పాండిత్యమైన డిగ్రీ, లున్నప్రాధాన్యత చూపబడును.సంస్కృతంలో అడ్వాన్స్‌డ్‌నాలెడ్జి ఉన్న అదనపు అర్హతగా పరిగణించెదరు. ఈ ప్రకటన తేదీనుండి 10 రోజులలోగా పూర్తి వివరములతో (డాక్యుమెంట్స్ నేతమునను తెలియనేస్తూ దరఖాస్తు చేయవలెను. బాక్సు నెం. 2589.
C o ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

2. కాంటీపురంలో త్వరలో ప్రారంభం కానున్న ప్రాచ్యభాషా కళాశాలలో పనిచేయుటకు ఒక లెక్చరర్ కావలెను. రిటైర్డ్ అధ్యక్షులను కూడా పరిశీలించగలరు. విద్యారంగంలో తమ సేవలను ఇతరులకంటే తాము చివరిగా పొందిన వేతనము సేర్కొంటూ పూర్తి వివరములతో దరఖాస్తు చేయవలెను. బాక్సునెం. 2589.
C o ఆంధ్రపత్రిక, విజయవాడ—3.

ఈ వార ● ఆంధ్ర సచిత్ర వారపత్రిక మీరు చదివారా ?

వేలం ప్రకటన

ఎ. ఎస్. పళనిస్వామి మొదలియార్, పిసీ లోకేర్, కైనన్స్ నెం. 4/65 ఎస్. ఎ. గుడి పిది. పికాంబరకుప్పం. వీరివద్ద కుదువపెంచిన నగలు వాయిదా పాయిమ్సుతీర్చి వాటిని తీసుకొని పోని కుదువ నగలను పికాంబరకుప్పం నెం. 4/81 ఎస్. ఎ. గుడి పిది వద్ద 28.5.75తేదీన ఉదయం 10 గంటలనుండి వాచీ బహిరంగముగానేంచేయబడును. నటకల శ్రీరాములు పెట్టి, ప్రభుత్వంఅనుమతించినేంద్రదారు,నెం12—6—144బజారుపిది,చిత్తూరు.

రేడియో మాస్కో విలుపు

వేసవి కార్యక్రమము

ఇండియాలోని శ్రోతలకు రేడియో మాస్కో ప్రతిదినము కార్యక్రమములను ప్రసారం చేస్తుంది.

తెలుగు

కాలము (జ.ఎస్.టి.)	మీటర్ బ్యాండ్
17.30—18.00	16, 19, 25
20.00—20.30	16, 19, 25

రేడియో మాస్కో కార్యక్రమముల గూర్చి కావలసిన ఏ వివరములకైనా మీరు రేడియో మాస్కో కరస్పాండెంట్ ఇన్ ఇండియా,విటలీ ఇంటర్నేషనల్,ఎన్6/6, వసంత విహార్, న్యూఢిల్లీ—110057 వారికి వ్రాయండి.

తెండరు నోటిఫికేషన్

ANDHRA PRADESH DAIRY DEVELOPMENT CORPORATION PRIVATE LIMITED
(A state government undertaking).

నెం: 3173/J4/75 తేది 8—5—1975

స్టేషనరీ సామగ్రి సప్లయి చేయుటకై యింతకుముందు తేదీ 28—4—1975 నాటి ప్రకటనలో టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేదీ 9—5—1975 అని ప్రకటించబడినది. ఈ ఆఖరుతేదీ యిప్పుడు తేది 9—5—1975 నుండి 26—5—1975 వాడు సా: 3 గంటల వరకు పొడిగింపబడినది.

టెండరు డాక్యు

మున్సిపల్ స్కూళ్లకు సాలుసరి గ్రాంట్లు ఒకేసారి విడుదల

హైదరాబాదు, మే 10 : రాష్ట్రంలో పురపాలక సంఘాల పాఠశాలలకు నూటికి నూరు పాళ్ల గ్రాంట్ల క్రింద 1975—76వ సంవత్సరానికి రాష్ట్రప్రభుత్వం రు. 1122 లక్షలు విడుదల చేసింది.

సంవత్సరం మొత్తానికి ఒకేసారి ఈ గ్రాంట్లు విడుదల చేయడం ఇదే మొదటి సారి. ఈ డబ్బును వెంటనే ఆయా పాఠశాలల ఉద్యోగులకు నెలకొన్న ఆపర వసతులు ప్రభుత్వమే సరఫరా చేసే విధానం మొదలయిన తర్వాత ఒత్యకత గూర్చి ఈ సదస్సు చర్చిస్తుంది.

ప్రచ్ఛన్నయుద్ధ విరమణ

ప్రపంచ దేశాలకు రష్యా అభ్యర్థన

మాస్కో, మే 11 : అత్యంత ప్రయోజనకరమైన ప్రచ్ఛన్న యుద్ధం విధానాన్ని విడనాడవలసిందిగా సోవియట్ రష్యా ప్రపంచ ప్రభుత్వాలను అర్థించింది.

నాటోజంనిర్మాణాన 30వ వార్షికోత్సవ సందర్భంగా సుప్రీం సోవియట్ ప్రెసీడియం ఈ విజ్ఞప్తిని జారీచేసినట్లు టాస్ వార్తా సంస్థ వెల్లడించింది.

మిస్టిరియస్మైన కొత్తదనమైన ప్రపంచ శాంతికీ, భవిష్యత్ శాంతి విషయంలో మానవాళి నమ్మకమూ అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి ప్రయత్నాలకు పూనుకోవలసిందనీ, ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం వలదనీ ఈ సందేశంలోసమస్త దేశాలనూ రష్యా అర్థించింది.

మానవ జీవితంనుండి యుద్ధాన్ని బహిష్కరించేందుకు రష్యా ఇతర దేశాల తోనూ, ప్రజలతోనూ కలిసి సమస్త ప్రయత్నాలూ సాగించాలనని ఈ సందేశం పేర్కొన్నది.

బెంగాల్ సైకిల్ ఫ్యాక్టరీని స్వీకరించే సమస్య

న్యూఢిల్లీ, మే 11: పశ్చిమ బెంగాల్‌లోని చేస్—రాలీ బైసికిల్ ఉత్పత్తి ఫ్యాక్టరీని ప్రభుత్వం హస్తగతం చేసుకోవాలని నేడు లోకసభలో చేయబడిన సూచనపట్ల ప్రభుత్వము హర్షాన్ని వెలిబుచ్చింది కాని ఈ ఫ్యాక్టరీ ఆర్థిక పరిస్థితిని పరిశీలించిన నిపుణుల సిఫార్సులు చేసిన తర్వాత కాని ఖచ్చితమైన వాగ్దానం ఇవ్వడానికి ప్రభుత్వం ఒప్పుకోలేదు.

ప్రస్తుత ఆర్థిక చిక్కులవల్ల ఈ ఫ్యాక్టరీ మూతపడిపోకుండా ప్రభుత్వం చూస్తుందని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి సభకు హామీ ఇస్తుంది.

ఇటీవల ప్రభుత్వం హస్తగతం చేసుకున్న హిందూ సైకిళ్ళ ఫ్యాక్టరీ ఇప్పుడు పూర్తి స్థాయిలో ఉత్పత్తిని సాగిస్తున్నదని, ఫ్యాక్టరీకి లాభం కూడా రావచ్చునని, ఈ అనుభవం తాలూకు ఫలితాల ఆధారంగా ఇదేవిధంగా బెంగాల్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకోవడం గురించి ఆలోచించవచ్చునని ఆయన చెప్పారు.

భిలాయ్ కంపెనీ మేనేజరుపై ఆరోపణల వ్యవహారం

న్యూఢిల్లీ, మే 11: భిలాయ్ ఉక్కు ఫాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ పి. ఆర్. అహూజాపై బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం చూపినటు తీవ్రమైన ఆరోపణలు ఉన్నప్పటికీ ఫాక్టరీ జనరల్ మేనేజరుగా ఆయనే కొనసాగుతున్నట్లు ఉక్కుశాఖమంత్రి శ్రీ చంద్రజిత్ యశోదవ్ నిన్న రాజ్యసభలో అంగీకరించారు.

అహూజాను ప్రభుత్వం నిర్బంధంగా సెలవు తీసుకు వెళ్ళమని అడిగిందని, కాని ఆయన మే 12 నుండి సెలవు తీసుకోవడానికి అనుమతి కోరారని శ్రీ యాదవ్ చెప్పారు.

అహూజాపై కొన్ని ఆరోపణలు చేయబడ్డాయని, భారత ఉక్కు సంస్థ డైరెక్టర్లతో కూడిన డిపార్టుమెంటల్ విషయ సేకరణ సంఘాన్ని ఈ ఆరోపణలు నిజమా కాదో నిరూపించాలని కోరడం జరిగిందని శ్రీ యాదవ్ చెప్పారు.

ఆ ఆరోపణలు ఏమిటో చెప్పమని సభ్యులు పట్టుబట్టగా శ్రీ అహూజా తన సోదరుడికి కంట్రాక్టు లిచ్చారనీ, బంధువు కు ఉద్యోగాలిచ్చారనీ, తన ఆస్తి విషయంలో సరైన వివరాలను చెప్పలేదనీ ఆరోపణలు వచ్చాయని ఆయన తెలియజేశారు.

ఈ వ్యవహారంలో ప్రాథమికంగా కేసు ఉన్నదని ఒ సభ్యుడు అనగా మంత్రి ఆవాదాన్ని ఖండించారు. విషయానికి సంబంధించి నివేదిక అందగానే ప్రభుత్వం ఈ కేసును కేంద్ర నిఘా సంఘానికి నివేదించిందనీ, ఈ సంఘం నివేదిక లేమిటో ఇంకా రాలేదనీ మంత్రి చెప్పారు.

కేంద్ర నిఘా సంఘ నివేదిక వచ్చేదాకా ఈ ఆరోపణల గురించి ఏమీ చెప్పలేమని ఆయన తెల్పారు.

గుంటూరులో కార్మికఉద్యోగ సంఘాల సదస్సు: మే 25, 26 తేదీలలో

హైదరాబాద్, మే 11 : కార్మిక, ఉద్యోగ సంఘాల రాష్ట్ర స్థాయి సదస్సు మే 25, 26 తేదీలలో గుంటూరులో జరుగనున్నది. పెరిగిన వేతనాలు, కరువుభత్యం, బోనస్ నిర్బంధ డిపాజిట్ రద్దు, ఆహారధాన్యాల టోకు వ్యాపారం ప్రభుత్వంచే నిర్వహణ, సంఘటిత కార్మికులకు ఇవ్వవలసిన సౌకర్యాలు, ఇవి ప్రభుత్వం జిల్లా అధికారులను ఆదేశించింది.

ప్రభుత్వ చర్యకు శాసనసభ్యులు సభ్యులు శ్రీరంగయ్యలు ఎం. బాలకృష్ణప్పమ్మ, ఎస్. రామకృష్ణయ్య, డి. శివరావు రాజు ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వెలిబుచ్చుతూ, ఉపాధ్యాయులు ఇప్పటికయినా సకాలంలో జీతాలు పొందగలరని ఆశిస్తున్నామన్నారు.

14.75 కోట్ల దొంగ బంగారం, 77 లక్షల రిస్టువాచీల పట్టివేత

న్యూఢిల్లీ, మే 11 : కస్టమ్స్ అధికారులు 1970 జనవరి 1974 జూన్ మధ్యకాలంలో 134 సందర్భాలలో పట్టుకున్న దొంగ బంగారం విలువ 14.75 కోట్ల రూపాయలు. 1973 మార్చి, అక్టోబరులలో పట్టుకున్న విదేశీ తులాలు బంగారం కణికల విలువ చేరలేదు. ఆ విలువ ఎంతో తెలియదు.

1973—74 సంవత్సరంలో రోక్డ సమ్మలందారా ఏమార్లైన ఆదాయ వివరాలు గురించిన కంట్రోలరు ఆడిటర్ జనరల్ నివేదికలో ఈ వివరాలు తెలియ చేయడం జరిగింది. దీనిని నిన్న పార్లమెంటు ముందు ఉంచారు. ఇలా పట్టుబడ్డ దొంగ రవాణాలో రు. 77 లక్షల విలువగల రిస్టువాచీలు, వాచీ స్ట్రాపులు, నూలు, పట్టు స్ట్రాలు, పెండ్, స్వదేశీ విదేశీ కరెన్సీ ఉన్నాయి.

ఇలా పట్టుబడ్డ 134 దొంగ బంగారం కేసులలో 81 కేసుల్లో తీర్పులు ఇవ్వడం జరిగింది. 19 కేసులు విచారణలో ఉన్నాయి. వరలో 34 కేసులు ఏడశలో ఉన్నదీ తెలియదు.

54 కేసులలో పెనాల్టీలు విధించడం జరిగింది. వీటిలో 6 కేసులలో 200 నుంచి రు. 1000 వరకు, 25 కేసులలో 100 నుంచి పదివేలవరకు, పందొమ్మిదింటిలో 10 వేలనుంచి 50 వేలవరకు. నాలుగింటిలో 50 వేలనుంచి లక్షవరకూ ఈ పెనాల్టీలక్రింద వసూలు చేశారని ఆ నివేదిక వివరించింది.

47 కేసులలో ప్రాసిక్యూషన్ చర్యలు ప్రారంభించారు. వీటిలో రెండు కేసులలో నిందితులను నిర్దోషులుగా ఎంచి విడుదల చేశారు. 3 కేసులలో నిందితులకు శిక్షలు విధించారు. ఇంకా 15 విచారణలో ఉన్నాయి. వీటిలో 22 సందర్భాలలో మూడునుంచి ఆరు నెలలు, 5 సందర్భాలలో 9 నుంచి 18మాసాలు శిక్షలు విధించారు. ఆరు కేసులలో రు. 500 నుంచి 1000, పందొమ్మిదింటిలో రు. 1000 నుంచి దివేలు, అయిదింటిలో రు. 10 వేలను చి 70 వేలకు జరిమానాలు విధించారు.

జె. పి. ఉద్యమానికి తమిళనాడులో సంఘం ఏర్పాటు

తిరుచిరాపల్లి, మే 11: తమిళనాడులో తమ ఉద్యమం ప్రారంభించేందుకు ఏర్పాటైన సంఘం సభ్యుల జాబితాను శ్రీ జయప్రకాశ్ నారాయణ నిన్న సాయంత్రం ఇక్కడ ప్రకటించారు.

పూర్వం సర్వోదయ నాయకుడుగా ఉన్న శ్రీ కె. అరుణాచలం ఈ సంఘానికి అధ్యక్షులుగా ఉంటారు. శ్రీ కె. ఎం. నటరాజన్ కార్యదర్శిగా వ్యవహరిస్తారు. శ్రీయుతులు జగన్నాథన్, ఎస్. ఆర్. సుబ్రహ్మణ్యం సభ్యులు. ఏ రాజకీయ పక్షానికి చెందని విద్యార్థి నాయకుణ్ణి తరువాత ఇందులో సభ్యుడుగా నియమించనున్నారు.

ఈ సంఘం వారు రాజకీయ పక్షాల నాయకులతో చర్చలు జరిపి, బీహారు ఉద్యమం ఎంతటి తమిళనాడులో జరుగడం అవసరమో కాదో నిర్ణయిస్తారు. కోర్కెల పత్రం ఒకదానిని ఈ సంఘం రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తుంది. దానిపై ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుందో గమనించి అవసరమైతే ఆందోళన ప్రారంభించాలా లేదా అనేది నిర్ణయిస్తారు.

పార్టీలతో సంబంధంలేని శాంతియుత ఉద్యమంగా తమ ఉద్యమాన్ని శ్రీ నారాయణ అభివర్ణించారు.

బాల్కొండ యువజన సంఘం కొత్త కార్యవర్గం

నిజామాబాద్, మే 11 : బాల్కొండ యువజన సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు పాట్రన్ శ్రీ సూరజ్ అగర్వాల్. గౌరవ అధ్యక్షులు శ్రీ పి. రాజగౌడ్. అధ్యక్షులు టి. మల్కయ్య. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సంజీవ రావు, ఉపాధ్యక్షులు శ్రీ ఎం. కిషన్, సహాయ కార్యదర్శి ఆర్. గంగాధర్. సాంస్కృతిక కార్యదర్శి శ్రీ జె. ప్రకాష్, కోశాధికారి శ్రీ కె. మారితి. గేమ్స్ సెక్రటరీ శ్రీ కిషన్‌గౌడ్, జనరల్ కెప్టెన్ శ్రీ మహమ్మద్ ముద్రా మొయిద్దిన్, శ్రీయుతులు డా. సుదర్శన్‌రెడ్డి, హనుమంతు, చెంచెయ్య సలహాదార్లుగా ఎన్నికయ్యారు.

ప్రపంచశాంతికృషికితోడ్పాటు: పాశ్చాత్యులకు బ్రెజ్నేవ్ విజ్ఞప్తి

మాస్కో, మే 11: అంతర్జాతీయ శాంతి భద్రతల పరిరక్షణలో కమ్యూనిస్టు దేశాలలో మరింత సన్నిహితంగా సహకరించవలసిందని పాశ్చాత్య దేశాలను సోవియట్ రష్యా అర్థించింది.

బెర్లిన్ పతనపు 30వ వార్షికోత్సవాలను రష్యా నిర్వహిస్తున్న సందర్భంగా సోవియట్ పార్టీ అధినేత శ్రీ బ్రెజ్నేవ్, రష్యాప్రధాని శ్రీ కోసిగిన్ అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా ప్రభుత్వాధినేతలకు పంపిన సందేశాలలో ఈ పిలుపు యివ్వబడింది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామ కాలంలో నాజీ దురాక్రమణకు వ్యతిరేకంగా పోరు సాగించటానికి ఏర్పడిన మిత్రరాజ్య మండలి వేర్వేరు సామాజిక వ్యవస్థలు గల దేశాల మధ్య రాజకీయ సైనిక సహకారం సాధ్యమన్న విషయాన్ని ఆచరణ పూర్వకంగా బుజువు చేసిందని సోవియట్ నాయకులు తమ సందేశాలలో పేర్కొన్నారు.

శ్రీ బ్రెజ్నేవ్ అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫోర్డ్‌కు వ్యక్తిగతంగా ఒక కేబుల్ పంపుతూ అగ్ర రాజ్యాలు రెండింటిమధ్యా శాంతియుత సహజీవనం పటిష్టం కావటం, పరస్పర ప్రయోజనకరమైన సహకారం పెంపొందటం ప్రపంచ శాంతికి ఎంతో ముఖ్యమని అన్నారు.

బెర్లిన్ పతనం 30వ వార్షికోత్సవ సందర్భంగా నిన్న క్రెమ్లిన్‌లో రిగిన సమావేశంలో శ్రీ బ్రెజ్నేవ్ ప్రపంచ పరిస్థితులను సమీక్షించారు. ఇండో చైనాలో యుద్ధ వాతావరణం అంతమైనందుకు, అంతర్జాతీయ వాతావరణం మరింత మెరుగయ్యే పరిస్థితులు ఏర్పడినందుకూ ఆయన తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగానూ, ఆమె లేగంగా పేరు మార్చుకున్నది. (స్వ.వి.) రికా రష్యాల మధ్యా నిర్దుష్ట పరిస్థితి పెంపొందటానికి దోహదం చెయగలదన్నారు. నిరాయుధీకరణకు హృదయపూర్వకమైన ప్రయత్నాలు అవసరమన్నారు. మన పార్టీ నిరంతరంగా ప్రయోజనకరమైన శాంతి విధానాన్ని అనుసరించటం వలా, ప్రపంచ సోషలిస్ట్ శక్తుల బలుకుబడి పెరుగటం వల్లా మరో ప్రపంచ యుద్ధ ప్రమాదం వెనుకకు నెట్టివేయబడింది. ఈ ప్రమాదాన్ని పూర్తిగా తొలగించేందుకు మనం మన ప్రయత్నాలు సాగిస్తాం అని ఆయన అన్నారు.

ప్రచ్ఛన్న యుద్ధం, అణ్వాయుధాలతో బెదిరింపులు, ఆర్థిక ఆంక్షలు ఇవన్నీ పాత పద్ధతులు కొత్త పరిస్థితులకు పనికిరావనీ, మరింత న్యాయమైన, వాస్తవికమైన కొత్త విధానం అవసరమనీ బూర్జువా ప్రపంచం పైతరి గుర్తించిందని శ్రీ బ్రెజ్నేవ్ అన్నారు. 'శాంతియుత సహజీవనానికి మనం యిచ్చిన పిలుపును అనేక పెట్టుబడిదారీ దేశాలు అనుకూల దృక్పథంతో తీవ్రంగా పరిశీలించటం ప్రారంభమైంది అని ఆయన అన్నారు.

సభారంభంలో 1945 లో బెర్లిన్‌లో పతిన విజయధ్వజాన్ని సకల మర్యాదలతో క్రెమ్లిన్ హాలులోకి తెచ్చారు.

అంతకుముందు క్రెమ్లిన్‌లో జరిగిన ఒక ఉత్సవంలో సోవియట్ అధ్యక్షుడు పోడ్గోర్ని శ్రీ బ్రెజ్నేవ్ ను 'మార్షల్‌స్టార్'తో అలంకరించి సత్కరించారు. ఇది సైన్యంలో జనరల్ హోదా కలవారు ధరించే నక్షత్ర చిహ్నం.

ప్రకాశం జిల్లా పరిషత్ అధ్యక్ష ఎన్నిక: చెంచయ్య ప్రకటన

ఒంగోలు, మే 11: ప్రకాశంజిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎన్నికయిన శ్రీ పోతుల చెంచయ్య తనను గెలిపించిన జిల్లాపరిషత్ సభ్యులకు కృతజ్ఞతలతో ఒక ప్రకటనచేశారు.

కాంగ్రెసు, కాంగ్రెసేతర సభ్యులంతా జిల్లా ప్రజల క్షేమాన్ని, జిల్లా అభివృద్ధిని దృష్టిలో వుంచుకుని తనకు సహకరించవలసిందిగా కోరారు. వెనుకబడిన తరగతులకు వీవ్వో అభివృద్ధి కార్యక్రమాలు అందాలనీ, అందుకు సభ్యులు అండదండలు అభిస్తాయని ఆశిస్తున్నామని అన్నారు.

దురదృష్ట వశంచేత ఈ ఎన్నిక చాలా ఉత్కంఠను రేకెత్తించిందనీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రెసిడెంటు, ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి, కోస్తాలో ఆంధ్ర ప్రాంతీయ అభివృద్ధి సంఘం చైర్మన్ లాంటి మహా మహులు అవసరంగా ఈ ఎన్నికలో జోక్యం కలగజేసుకున్నారనీ ఆయన వెల్లడించారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రెసిడెంటు అక్కడ రెండు రోజులు కాంపు వేశారు. కాంగ్రెసుసభ్యులతో మాట్లాడి అందరికీ అంగీకారమైన అభ్యర్థి పేరు సూచిస్తానని ఆయన అన్నారు. కాని, అభ్యర్థిని హైదరాబాదులో నిర్ణయించడం జరిగింది, ఇది ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రుల సూచనల ప్రకారం జరిగింది.

ఈ గందరగోళంలోనే చాలా మంది సభ్యులు తనని పోటీ చెయ్యమని చెప్పినట్లూ, మెజారిటీ తనవైపు వుందని నమ్మకం కలిగిన తర్వాత తను పోటీ చేసినట్లు శ్రీ చెంచయ్య ప్రకటనవల్ల తెలుస్తున్నది.

ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు ఇక్కడికి రాగానే సభ్యులు వెళి మెజారిటి అభిప్రాయాన్ని వెలిబుచ్చడం జరిగింది. కాంగ్రెసు అభ్యర్థిని సాధికారంగా నిర్ణయించడంలో సూచనలు ఇచ్చారు. ఈ నిర్ణయం సభ్యులకే ఇవ్వడం మంచిదని సలహా ఇచ్చారు.

కాని జరిగింది వేరు. పైనుంచి వచ్చిన సూచన ప్రకారం కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ ఎం, భాస్కరరెడ్డి పేరును ప్రతిపాదించారు. శ్రీ ఎం. భాస్కరరెడ్డి మన ఆర్థికమంత్రి అల్లుడు. అందుచేత పరిషత్ సభ్యుల సలహాలో పనిలేక పోయింది. ఈ కారణంగా సభ్యులంతా—అందరికీ అంగీకారంగాంపుడే అభ్యర్థిని వేరుగా నిర్ణయించుకోవడం జరిగింది.

జిల్లాపరిషత్తు ఎన్నికల్లో ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుల జోక్యం అవసరంలవునా కాదా అనే వివాదాన్ని అటుంచి, పరిషత్తుసభ్యుల మెజారిటీ అభిప్రాయానికి వ్యతిరేకంగా ఒక అభ్యర్థిని ప్రతిపాదించడం హాస్యాస్పదమైన విషయం. ఇటువంటి ప్రజాస్వామ్య విరుద్ధమైన వైఖరిని సభ్యులంతా గర్హిస్తున్నారు.

చివరికి ప్రజాస్వామ్యమే గెలిచింది. ప్రదేశ్‌కాంగ్రెసుకమిటీ అధ్యక్షులు, వారి అనుయాయులు ఇప్పటికయినా నిజం గుర్తిస్తే అదే వదివేలు.

కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెసులో కృషి చేస్తున్న సీనియర్ కాంగ్రెసు కార్యకర్త సేవలను ఇప్పటికయినా గుర్తిస్తే మంచిది. ఈ గుణపాఠాన్ని జ్ఞాపకం పెట్టుకుని కాంగ్రెసు సంస్థకు మంచిదైనదీ ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా సంచరించకుండా వుండాలని ఈ ప్రకటనలో శ్రీ చెంచయ్య పేర్కొన్నారు.

కులాంతర వివాహం

రాయదుర్గం, మే 10 : కడపకు చెందిన శ్రీ సి. శ్రీనివాసరావు కుమార్తె కుమారి సుధాబాయి అనే బ్రాహ్మణ యువతికి, శ్రీ ఎస్. ఎ. రవూఫ్ అనే నుహమ్మదీయ యువకునికి ఇక్కడ కులాంతర వివాహం జరిగింది. సుధాబాయి భర్త పేరు ఎస్. సయిదా అని తేలింది. (స్వ.వి.)

సహస్రాధిక వర్షాలయినా చెక్కుచెదరని అజంతాచిత్రాలు

న్యూఢిల్లీ, మే 11: ఎంతకాలం గడిచినప్పటికీ, ఇంకా ఎట్టి హేతువులు వల్లనయినా రంగు మాసే అవకాశం వున్నప్పటికీ, అజంతా గుహలలోని ప్రసిద్ధ కుడ్య చిత్రాల వర్ణాలు ఏ మాత్రం చెక్కుచెదరలేదు. కొన్ని రసాయనిక ద్రవ్యాలు ఉపయోగించి, రెండు గుహలలోని చిత్రాలపై ఏర్పడిన తెల్లని కప్పును చాలవరకు తొలగించివేయటం జరిగింది అని నిన్న కేంద్ర విద్యా, సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ పార్లమెంటు సలహా సంప్రతింపుల సంఘం సమావేశంలో మంత్రి శ్రీ నూరుల్ హసన్ చెప్పారు.

అజంతా గుహలలోని వర్ణచిత్రాలపై దుమ్మూధూళి పడకుండా నిరోధించటానికి చాల చర్యలు యిదివరకే తీసుకోబడినవని మంత్రి చెప్పారు.

శుభ్రంచేసిన తర్వాత, యీ చిత్రాల రంగులు 1500 ఏళ్ల క్రిందట ఎంత కొత్తగా వుండి వుండాలో, అంత కొత్తగా కనిపిస్తున్నట్లు, అమెరికన్ నిపుణుడు ప్రొఫెసర్ ఎల్. జె. మాజెస్కి అన్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రొఫెసర్ మాజెస్కి, న్యూయార్క్ యూనివర్శిటీలో లలిత కళల సంస్థలోని పరిరక్షణకేంద్రం చెయిర్మన్.

ఈ చిత్రాల పరిరక్షణకు తన బడ్జెటులో కేటాయింపు కొంత ఏర్పరచటానికి యు జి సి అంగీకరించిందని మంత్రి చెప్పారు.

అజంతా గుహలు, అజంతా కుడ్య చిత్రాల పరిరక్షణ పెరుగుగా జరపడానికిగాను 1971 లో భారత ప్రభుత్వం నియమించిన నిపుణుల సంఘం చేసిన సిఫార్సులను, భారత పురావస్తు శాఖ వారు (ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) ప్రస్తుతం అమలు చేస్తున్నారని తెలియజేశారు.

అఖండ రామనామసప్తాహం

హిందూపురం, మే 11 : స్థానిక ధ్యాన మందిరం 15వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు లక్ష్మీపురంలో స్వామి రామదాస ఆనందాశ్రమం జన్మదినోత్సవాలను జరిపారు. ఈ అఖండ రామనామసప్తాహంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

'భూ కమతాల' చట్టంనుంచి మత సంస్థల మినహాయింపు

చండీఘర్ : మే 11: గురుద్వారాలు, దేవాలయాలు, తదితర మత సంబంధమైన సంస్థలను 1972 నాటి భూకమతాలచట్టం నుంచి మినహాయించటానికి నిర్ణయించినట్టు హర్యానా ప్రభుత్వం ప్రకటించింది.

ఈ నిర్ణయాన్ని అమలు జరుపటానికి తీసుకొనవలసిన చట్ట సంబంధమైన చర్యలు వివరిస్తూ రాసు యిదివరకే ఉత్తరువులు జారీచేసి వున్నానని రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ బన్సీలాల్ యీ ప్రకటనలో తెలియజేశారు.

కవి సన్మానం

హిందూపురం, మే 11 : స్థానిక రోటరీ క్లబ్ వారు సమావేశంలో శ్రీమతి శ్రీకి టుంబట లలో కవి సన్మానం జరిపారు. శ్రీ కె. సుబ్రహ్మణ్యం పరిచయం చేశారు. శ్రీ కె. జి. జగరాజు అధ్యక్షత వహించారు. శ్రీ బి. సేతూరావు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

భారత ఆహార కార్పొరేషన్‌పట్ల హర్యానా ప్రాతికూల్యం

చండీఘర్, మే 10 : భారత ఆహార కార్పొరేషన్‌కు హరియానాలో ఎట్టి ప్రమేయం ఉండరాదని హర్యానా ఆహారమంత్రి శ్రీ శాంచంద్ కరారు. రాష్ట్రంలో గోధుమ పండించే వారికి మంచి ప్రతిఫలం లభించాలంటే ఆహార కార్పొరేషన్‌ను రాష్ట్రం నుంచి పూర్తిగా తొలగించవలసి వుంటుందని లేఖ ఖరుల గష్టిలో మాట్లాడుతూ శ్రీ శాంచంద్ విశదం చేశారు.

హర్యానా ప్రభుత్వం కొత్తగా సేకరించిన గోధుమలను ఆహార కార్పొరేషన్‌కు క్వింటాల్ ఒకటికి రు. 105కు సప్లయి చేస్తూవుండగా కార్పొరేషన్, అదే గోధుమలను కేంద్ర కేటాయింపుపై లోటు రాష్ట్రాలకు క్వింటాల్ ఒకటికి రు. 125కు సప్లయిచేస్తున్నదని ఆయన చెప్పారు.

ఈ కార్పొరేషన్ వల్ల హర్యానాకు ఎంతో దుబారా అవుతున్నదని ఆయన అన్నారు.

అది చెదరుపురుగుల మాదిరి హర్యానా రైతుల లాభాలనే నివేస్తున్నదన్నారు.

ట్యూషనింగు

మంచి ఉద్యోగావకాశాలుగల్గిన రేడియో, టెలిగ్రఫీ, టెలిఫోను మున్నగు శిక్షణ వివరములకై 1రూ.సం.ఒ.తో వ్రాయండి. B T.T.T.College, Guntur-4.

వేలం ప్రకటన

భారీ ప్రమాణంలో రైలు బద్దీలు, మెల్టింగ్ స్క్రాప్, పొండ్రి, వర్జిన్‌స్క్రాప్, వాన్‌ఫ్రెరస్ స్క్రాప్, ఖాళీ పీపాలు, పనికిరాని రోలింగ్ స్టాకు వగైరాలు ఇ.ఎస్.డి/ ఎం.ఎస్.డి/ గోల్డన్ రాక్, తిరుచ్చి వద్ద 21.5.75 తేది ఉ. 9 గంటలకు మ ఇ.ఎస్.డి/ పెరంబూర్‌వద్ద 28.5.75 ఉ. 9 గంటలకు చంద్రమణిలోకం. మద్రాసు—1 (పోస్. 21276) వారిచే వేలంవేయబడును

రేడియో మెకానిజం

ట్రాన్సిస్టర్, ఎ.సి./డి.సి, ఎ.సి రేడియో ఎస్పంబ్లింగ్, రిపేరింగ్ నేర్చుకొనుటకు పుస్తకాలు మూడవ ముద్రణలు రు. 17/— సీనీ మెం: ఆంప్లిఫైర్లు 9.50 మరియు 4 నెలలు పోస్టల్ ట్యూషన్ తెలుగులో గలవు. వివరములకు : సుభాష్ రేడియో హౌస్, వరంగల్, నల్లగొండ జిల్లా, ఆ. ప్రే.

కనబడుటలేదు

కంతెటి రత్నమ్మ వయస్సు 55 సం.రాలు వారం రోజుల క్రితం తప్పి పోయినది. కృష్ణా జిల్లా పరిసర ప్రాంతాల్లో వున్నట్లుగా తెలియచున్నది. అప్పగించిన వారికి రు. 116 బహుమతి యివ్వబడును.

పాటిబండ్ల నరసింహారావు, గ్రామం మొదలగు వెంకటపాలెం. గుంటూరు జిల్లా

V.V.D కొబ్బరి నూనె

మీ జుత్తు నల్లగా నిగనిగలాడుతు మోహింపజేసేటంత అందంగా వుంటుంది.

మీరు ఆకర్షణీయంగా కనిపించాలంటే అందమైన జుత్తు ముఖ్యంగాఅవసరం. వి.వి.డి వారి కస్తూరీనీ కొబ్బరినూనె మీ జుత్తు ఒత్తుగా, పొడుగ్గా పెరగడానికి ఎంతో సహాయపడుతుంది. మీ జుత్తు నల్లగా నిగనిగలాడుతు మోహింపజేసేటంత అందంగా వుంటుంది. మీ జుత్తుకు ఒక క్రొత్త శోభను తెస్తుంది, వి.వి.డి, కొబ్బరినూనె.

ప్రతిరోజు వి.వి.డి. కొబ్బరినూనె వాడండి. అన్ని ప్యాకింగులు అగ్మార్కు గలవి.

ఇప్పుడు 4, 1½, 1 కిలో టిన్నులలోను. మరియు ½ కిలో ప్లాస్టిక్ ప్యాకింగ్‌లోను దొరుకును.

వి.వి. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్
91, సౌత్ రాజా స్ట్రీట్,
టుటికొరిన్-628001

EP-VVD-19

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేపనముతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరములేదు!

Bensons-2141-TEL.

అజీర్ణం వల్ల మీరు భయపడుతున్నారా?

హ్యూలెట్స్ మిక్స్చర్ తీసుకొని- తిరిగి తినడం ప్రారంభించండి

సి.జె హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు 600 002,
కలకత్తా 700 001

SAA/CJH/1191

ఊరగాయలకు అమూల్యమైన నూనె
అగ్మార్కు కాబడిన
A. S. బ్రాండ్ బాయపప్పు నూనె
మేస్నను బ్రాండ్ నువ్వుల నూనె

ఊరగాయలను మెత్తబడనీయవు. బూజు పట్టనీయవు. చాలకాలము నిల్వ యుంచును. అమితమగు రుచిని కలుగజేయును

16, 4, 2 Kg ల డబ్బాలో పేకింగు చేయబడుచున్నది.

ఇండియన్ గవర్నమెంటువారి అగ్మార్కు సీలును గమనించుకొనుడు.

డిపోలు : ★ డా॥ పుల్లక్క స్ట్రీటు, తెనాలి Phone: 166
★ 1—3—166 రాజా మొతీలియార్ స్ట్రీటు, కళాసిగుడ, సికింద్రాబాద్. Phone: 76400

బళ్లారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల జరంపురం, కలకత్తా, బెంగుళూర్‌లలో మా ఏజంట్లు కలరు.

Manufacturers:
అంబటి సుబ్బన్న అండ్ కో, సాయిల్లకోరు.
ఇండియాలోకెల్లా పెద్ద అగ్మార్కు జింజిలీ ఆయిలు సేకర్తలు.

Sovereign Beer

goes great with music, talks, evenings, holidays, picnics... and everything else!

Where there is Sovereign Beer, there is fun. So satisfying and fortifying. There is nothing to top the thirst-quenching, stimulating experience of enjoying ice-cold Sovereign Beer. No wonder it is always the life of the party!

Manufactured By:
BANGALORE BREWERIES PVT. LTD.
Bangalore

A quality product from
The House of Khodays
Estd. 1894

FOOTL.BBP.2487

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radhakrishna, Phones: 36992, 35867.

సంస్కృత భాష ఆవశ్యకత: డా॥ గోపాలరెడ్డి అభిభాషణ

విజయవాడ, మే 10 : భారతీయ సంస్కృతి అంతా, ప్రాచీన అవుస్తుత్వం అంతా సంస్కృత భాషలో నిండి నిగిడి కృతం అయి ఉన్నదనీ, అట్లే సంస్కృత భాషకి మనం దూరం కాకుండా, సంస్కృత సాహిత్య [illegible] నేనవ హినా గురించి ప్రయోజనం పొందాలనీ, సప్తమాహాల్, కళాప్రపూర్ణ డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ సంస్కృతంలో కూడా ఇంత పెద్ద వయస్సులో తమ ప్రతిభ వ్యుత్పత్తులను ప్రకటించ చున్నారని ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి విద్యార్థులకు ఇక్కడ అభిలాషించారు. బొంబాయి ఆంధ్ర మహాసభ వారిచే ప్రచురింపబడిన శ్రీ విశ్వనాథ సంస్కృత నాటకద్వయం "గుప్త పాశుపతం" ఆవ్యూరి తర్జిష్టం,, (రెండూ ఒకే సంపుటంలో ముద్రితచబడినవి.) ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహించిన సందర్భములో డాక్టర్ గోపాలరెడ్డి పై విధంగా ఉద్బోధించారు.

కవిసమ్రాట్ వ్రాసిన యీ రెండు సంస్కృత నాటకాల సంపుటాన్ని డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ఆవిష్కరించారు.

ప్రారంభంలో శ్రీ విశ్వనాథను మంగళ వాద్యాలతో వేదమంత్ర పఠనంతో స్వాగతం ఇచ్చి సభామంటపంలోకి కొనివచ్చారు. శ్రీ విశ్వనాథకు బొంబాయి ఆంధ్ర మహాసభ పక్షాన శ్రీ జయంతి కృష్ణమూర్తి, శ్రీ విశ్వనాథ సతీసుతులకి శ్రీమతి ఎ. ఎస్. అవధాని నూతన వస్త్రాలను సమర్పించి సత్కరించారు.

ప్రారంభంలో బొంబాయి ఆంధ్ర మహాసభ పక్షాన శ్రీ ఎల్. ఎస్. శర్మ స్వాగతం పలుకుతూ, 1973లో బొంబాయిలో శ్రీ విశ్వనాథచే రామాయణంపై ఉపన్యాసాలు యిప్పించి, యీ రెండు సంస్కృత నాటకాలు అచ్చువేసి ప్రచురించేందుకు వారి అనుమతి పొందామని చెప్పారు.

రచనను ప్రశంసిస్తూ డాక్టర్ దివాకర్ల వెంకటావధాని బ్రహ్మశ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశశాస్త్రి, బ్రహ్మశ్రీకుప్పాల్బట్టావధాని, శ్రీయుతులు జమ్ములమడక మాధవ రామశర్మ, శ్రీ మల్లంపల్లి శరభేశ్వరశర్మ ప్రభృతులు ప్రసంగించారు.

ఈ నాటక ద్వయం ప్రచురణ బొంబాయి ఆంధ్ర మహాసభ, మరియు జీ ఖావా బొంబాయివారి ఆధ్వర్యాన జరిగినట్లు సభలో వివరించబడింది.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రారంభంలో తమకు వేద ప్రవచనాలలో ఆశీస్సు లందించిన శ్రీ కుప్పా లక్ష్మణావధానికి, శ్రీ రేమెళ్ళ సూర్యప్రకాశశాస్త్రికి పండితులు వేంకటావధాని ఆవిష్కరించారు.

ప్రారంభంలో శ్రీ విశ్వనాథను మంగళ వాద్యాలతో వేదమంత్ర పఠనంతో స్వాగతం ఇచ్చి సభామంటపంలోకి కొనివచ్చారు. శ్రీ విశ్వనాథకు బొంబాయి ఆంధ్ర మహాసభ సమర్పించిన నూతన వస్త్రాలను సమర్పించి సత్కరించారు.

గ్రంథం నిర్ణయసాగర్ ముద్రణాలలో ముద్రించారు.

విజయవాడలో ఉక్కు స్టాక్ యార్డ్: 4, 5 నెలల్లో ఏర్పాటు

మద్రాసు, మే 10: దేశంలో ప్రభుత్వ రంగంలోని ఉక్కు కర్మాగారాలు 1974—75 సంవత్సరంలో మొత్తం 32 నుండి 33 కోట్ల రూపాయల నికర లాభాన్నిఆర్జించగలవని భావిస్తున్నట్లు భారత ఉక్కు వ్యవహారాల అధికార సంస్థ అధ్యక్షుడు శ్రీ వదూద్ ఖాన్ విల్ల ఇచ్చట విలేకరుల సమావేశంలో ప్రకటించారు పేర్కొన్నారు.

గత 6 నెలలుగా 85 శాతం పుత్పాదక శక్తి మేరకే పని చేస్తున్న దుర్గాపూరు ఉక్కు కర్మాగారమే 1974—75 లో ఒక కోటి రూపాయలకు పైగా లాభం ఆర్జించినట్లు శ్రీ ఖాన్ అన్నారు.

1974—75 వ సంవత్సరంలో ఉక్కు, ముడి ఖనిజ ఉత్పత్తి విషయంలో చెప్పుకోదగినంత అభివృద్ధిని అన్ని కర్మాగారాలూ సాధించాయని యీ సంవత్సరం 10 లక్షల టన్నుల వరకు కొన్ని రకాల నరుకులను ఎగుమతి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

నాలుగయిదు నెలల్లో విజయవాడలో ఒకటి, తిరుచిరాపల్లిలో ఒకటి ఉక్కుస్టాక్ యార్డ్‌లను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. స్టాక్ యార్డులద్వారా ఉక్కు సంపాదీ జరుగటం వలన ఉక్కు మార్కెటులో సుస్థిరత సాధించటానికి వీలు కలుగుతుందని శ్రీ ఖాన్ అన్నారు.

విశాఖపట్నం, విజయనగర్ ఉక్కుకర్మాగారాలకు సంబంధించిన సవివరమైన ప్రాజెక్టు నివేదికలను తయారు చేయటం ప్రారంభమైందనీ యీ పని 18 నెలల్లో పూర్తి కాగలదనీ కూడ శ్రీ వదూద్‌ఖాన్ తెలిపారు. దేశానికి అవసరమైన ఎలెక్ట్రికల్ ఉక్కును సేలం కర్మాగారంలో తయారు చేయనున్నారు కాబట్టి యీ కర్మాగారం నిర్మాణాన్ని మందకొడిగా సాగించడం జరుగుతున్నదని కూడా ఆయన తెలిపారు.

ఉర్దూభాష అభివృద్ధికి ప్రధాన మంత్రి సూచన

న్యూఢిల్లీ, మే 11: దేశంలో ఉర్దూకీలకమైన భూమికను నిర్వహించాల్సి ఉన్నదని అందుకు కల కొన్ని అవరోధాలు తొలగింపబడినందుకు తాను సంతోషిస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ తెల్పారు. మిగతా చిక్కులను ఎలా దాటుకు రాగలో చూడవలసి ఉంటుందని ఆమె చెప్పారు.

ఉర్దూ వ్యాప్తి కొరకు ఏర్పాటు చేయబడిన సంఘం నివేదికను సంఘాధ్యక్షుడు శ్రీ ఐ. కె. గుజ్రాల్ ఆమెకు సమర్పించారు. ఆ సందర్భంలో మాట్లాడుతూ ఆమె ఉర్దూ భాష సమస్యలపై సవిస్తరమైన నివేదికను సమర్పించడంలో సంఘం జరిపిన కృషిని ప్రధాని శ్లాఘించారు. ఈ సిఫార్సులను వివరంగా పరిశీలించి ఈ వ్యవహారాన్ని మంత్రి వర్గం ముందుంచాల్సి ఉన్నది.

ఉర్దూ బోధనకు తగిన ఏర్పాట్లుచేయబడతాయని, ఉర్దూ అభివృద్ధి కృషి సాఫీగా జరిగేట్లు చూడాలని, సంఘం కృషి ఎలా అమలు జరిగేదీ పరిశీలించడానికి చిన్నసంఘాన్ని ఏర్పాటు చేసుకోవచ్చునని ప్రధాని సూచించారు.

సంఘాధ్యక్షుడు శ్రీ ఐ. కె. గుజ్రాల్ మాట్లాడుతూ ఉర్దూ సహోదేశభాషలన్నీ ఒకటిగా కలిసి అభివృద్ధి చెందుతున్నాయని ఒక భాషలోని పదాలు మరొక భాషలోకి వెరివిగా వచ్చి చేరుతున్నాయని చెప్పారు.

సంఘం సిఫార్సులు ఏకగ్రీవంగా ఉన్నందుకు విద్య, సాంఘిక సంక్షేమ శాఖలమంత్రి (ప్రొఫెసరు ఎస్. నూరుల్ హసన్ హర్షాన్ని వ్యక్తం చేశారు.

బాలకాండం
యానిలాల సద్గుణాభిషేకము

25 వ సర్గ

రాజ్యభార నియుక్తానా
మేష ధర్మ పురాతనః
అధర్మ్యాం జహి కాకుత్స్థ!
ధర్మ్యాం స్యాం నవిద్యతే 19

ప్రజారక్షణమే రాజ్యపాలనమంటే. రాజ్య పాలనకై ధర్మానన ముద్రించిన వారికి ఇది సంప్రదాయ సిద్ధమూ, శాస్త్ర సమ్మతమూ అయిన ధర్మం. కాబట్టి అధర్మవరులాలయిన యీ దుష్టురాలిని శిక్షించడం నీ ధర్మం. దీనికి మంచిని గురించి ఆలోచన రవంతైనా లేదు. (యీలాటి నీచురాలిని చంపడం విషయమై నీకు దయాదాక్షిణ్యా లనవసరం

త్రాయతే హి పురా శక్రో
విరోచన సుతాం నృప!
పృథివీం హంతు మిచ్ఛంతీం
మంథరా మథ్య నూదయత్ 20

స్త్రీ వధ సుద్దేశించి మునుపు జరిగిన ఒకటి రెండు సంఘటనలు చెప్తాను విను. భూదేవతనూ, భూమిపై నివసిస్తూన్న ప్రాణులనూ చంపడానికి ఉద్యుక్తురాలైన విరోచన పుత్రికను మంథర అనే దానిని ఇంద్రుడు హతమార్చాడు.

విష్ణుపాచ పురా రామ!
భృగు పత్నీ పతివ్రతా
అనిద్రం లోక మిచ్ఛంతీ
కావ్య మాతా నిషూదితా 21

రామా! అదే విధంగా భృగు మహర్షి భార్య శుక్రుని తల్లి మహా పతివ్రత. కాని ఆమె కొక దుర్బుద్ధి పుట్టింది. నిద్రాసుఖం లేక లోకమంతా బాధపడుతూ వుంటే చూసి తాను సంతోషించాలనుకున్నాది. అది గ్రహించి విష్ణువే స్వయంగా వచ్చి ఆమెను సంహరించాడు.

(అనింద్రం: ఇంద్రుడు లేనిదై—ఇంద్ర మరణానికి ఏమేమో చేసేది— అనే అర్థముతో ఒక పాటం ఉన్నట్లు తిలకవ్యాఖ్యాత చూపించాడు.)

(రాక్షస గురువు శుక్రుడు వారి మేలుకోరి శివుని గూర్చి తపస్సు చెయ్యడానికి వెళ్ళిపోయాడు. ఆ సమయములో దేవతలు రాక్షసులను దారుణంగా శిక్షించగా దేవతల బాధ పడలేక రాక్షసులు శుక్రుని తల్లిని ప్రార్థించి 'అమ్మా! యీ యింద్రుడు బారినుంచి మమ్మల్ని కాపాడు తల్లీ' అని ఏడ్వగా ఆమె ఇంద్ర వినాశం చెయ్యబోయింది. అది తెలిసి యింద్రుడు పతివ్రత కనుక ఆమెను తానెదిరించ లేక విష్ణువును వేడుకుని యీ అపాయం నుంచి తప్పించవలసిం దనగా విష్ణువు ఆమెను సంహరించాడు.— ఇది మత్స్య పురాణ కథ)

ఏ తైశ్చాన్యైశ్చ బహుభి
రాజపుత్ర! సుహృత్మభిః
అధర్మ సహితా నార్యో
హతాః పురుష సత్తమైః
తస్మాదేనాం ఘృణాం
త్యక్త్వా జహిమచ్చాసనాన్నృప! 22

అలాగే ఎందరో ధర్మపరులైన మగవారూ, మహాత్ములున్నూ లోక క్షేమం కోసం అధర్మ సహితులైన స్త్రీలను చంపిన సందర్భాలున్నాయి. కాబట్టి అధర్మ పరులైన యీ రాటకను నిర్దాక్షిణ్యంగా నువ్వు హతమార్చు. క్షత్రియుడవు. ధర్మరక్షణ నీ కర్తవ్యం. ఇది నా శాసనం— అని విశ్వామిత్రుడు రాటక వధకై రామునికి ఉద్బోధించాడు.

ఇది 25 వ సర్గ

(సశేషం)

బందరు ఆస్పత్రి అభివృద్ధికి కొన్ని సూచనలు

ప్రస్తుతంలో మన రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోకి వెళ్లాలంటే రోగులు గాని, రోగుల బంధువులు, మిత్రులు గాని ఆసుపత్రి గేట వద్ద వాసల దారునికి అంచం ఇవ్వటం, ఈ అంచాలు ఆయా ఆసుపత్రి స్థాయిని బట్టి అక్కడి కావలాదారుడు వసూలు చేస్తాడనేది సర్వసాధారణ విషయం.

ఏదో గేటు వద్ద అంచం చెల్లించి దీన్ని విశ్వేశ్వరుని భిక్షపరచినా, లోపల ఆవరణలోకి ప్రవేశించక ఆయా రోగుల రోగం, రోగం తీవ్రతను బట్టి ఆ రోగి చేర్చిన వార్డు ఇన్—చార్జి డాక్టరు (కొందరు—అంతాకాదు, వారు— వీరు అని గాక ఆసుపత్రి సిబ్బంది అంచాలు, మామూళ్ళు, స్పెషలిస్టులయితే అదనం అంచంతో రోగిని, వారి బంధువులను పీల్చివేయటం, లేక కావాల్సి ఉంటే మరి కొంత ముడుపు చెల్లించటం జరిగినా, రోగికి కావలసిన మందులు బయట నుండి తెచ్చుకోవటం తప్పదని, ఆసుపత్రికి కేటాయించిన మందులు అంతర్ధానం కావటం, లాంటి తీవ్ర ఆరోపణలు, విమర్శలు సర్వత్రా వింటుంటాం.

వీటిని అరికట్టటం అంత సులభం కాదని వయస్సు మళ్ళి అనుభవం గల వారే వాదించుతున్నారు. ఇది సరికాదు. మానవుడు తలచుకుంటే చేయలేనిది ఏముంటుంది? ఒకరిద్దరు గట్టివారెవరైనా అక్రమాలు అరికట్టాలని కృషి చేస్తే, ఏ రాజకీయవాదో, లేక తోటి డాక్టరు, రాష్ట్ర స్థాయిలో ప్రయత్నించి ఆలాంటివారిని బదలీ చేయటం లాంటక జరుగుతుంటారట.

ఆసుపత్రి ప్రధాన అధికారికి ప్రభుత్వం కొన్ని అధికారాలు తన క్రింది అధికారులపై తనంతతాను చర్య తీసుకొనే విధంగా చట్టాన్ని తేవటంతో పాటు, ఆయా బల్లాల కార్డర్లకు కూడా అంచి అధికారాలు చట్టంలో యిచ్చి, ఆకస్మిక తనిఖీలు, గరిపి అక్కడికక్కడే తీవ్ర చర్యలు తీసుకునే అవకాశాలు కలిగించటం, కార్డర్లు తమ తనిఖీలో డాక్టర్లు వెంట తీసుకుని రాకుండా స్వయముగా రోగులను కలుసుకుని విషయాలు తెలుసుకోవటం ఆరవలి. రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజల మేలు కోరి నట్లయితే అవినీతి నిరోధక శాఖను కొంతకాలం ప్రత్యేకంగా ప్రభుత్వ ఆసుపత్రులోన్ని వైద్యుల సిబ్బందిపైనే నిమా వేయించటం ఎతయినా అవసరమిస్తుంది.

ప్రభుత్వ ఆసుపత్రులకు ఆసుపత్రి అధికారుల ఏర్పాటు చేసే సలహా సంఘాలలో అన్ని వర్గాల ప్రతినిధులు, దినపత్రికా విలేఖరులలో ఈ సంఘాలు పునరుద్ధరించి యివి చేసే నిర్ణయాలను ఆసుపత్రి అధికారులు అమలు చేసేందుకు ప్రభుత్వం జి. ఓ. ను పాస్ చేయాలి.

డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసుకు అనుమతిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనులకు నియమించే విధానం వెంటనే రద్దు చేయాలి. ప్రైవేటు ప్రాక్టీసు నిలిపివేసినందుకు ఆసుపత్రే డాక్టర్లను వారి వారి శ్రేణులు, ప్రత్యేకతలను బట్టి జీతాలకు తోడు అదనంగా 200 నుండి 500ల వరకు అదనంగా ప్రభుత్వం ముట్టజెప్పాలి. దీనివల్ల ప్రభుత్వంకు చెందిన ప్రైవేటు డాక్టర్లు ప్రాక్టీసు ప్రారంభించే అవకాశం ఏర్పడటం, అంతే గాక ఉద్యోగాలకు అమెరికాలాంటి దేశాలకు తరలివెళ్లటం కూడా తగ్గే వీలు ఉంటుంది.

గేట్ల వద్ద అంచాలు— అరికట్టాలంటే అధికారులు గేటు కావలి దారునిపై నిర్ణయ తీసుకోవటమేనంటారు. కాని అది సరయిన పద్ధతికాదు.

రెగ్యే పాటుఫారం మీటకు వచ్చి వారు పాటుఫారం టిక్కెట్టు కొనాలి. పద్ధతి ఉంది. యిదే పద్ధతిలో ఆసుపత్రిలోకి వెళే విజిటర్సుకు, రోగులకు ఒ. పి. సి లకు కూడా 25 పైసల ఎంతైన రుసుం వసూలు చేసేందుకు టిక్కెట్టు అమ్మాలి. దీనివల్ల గేట వద్ద అంచాల బాధ వదలటమే గాక, ఆసుపత్రులకు పెద్ద ఆదాయం అభించుతుంది. ఈ మొత్తం రోగులకు మందులు, ఆసుపత్రి అభివృద్ధికి వినియోగించవచ్చు.

ప్రస్తుతంలో ఛాలవరకు ఆసుపత్రులలో రోగిగా చేరటం అంటే పెద్ద మొత్తం మింగినంత బాధపడుతున్నారు గత లేని నిరుపేదలు, ఉన్నవారు వైద్యులను తృప్తిపరచి వైద్యం చెయించుకుంటున్నారు. యిదీ ఈనాడు ప్రభుత్వ ఆసుపత్రులు గురించి ప్రజలు చెప్పుకుంటున్న సన్నసత్యాలు.

పిడుగు రాములింగయ్య

సేకరణ చేయటం జరిపితి. రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజల మేలు కోరి నట్లయితే అవినీతి నిరోధక శాఖను కొంతకాలం ప్రత్యేకంగా ప్రభుత్వ ఆసుపత్రులోన్ని వైద్యుల సిబ్బందిపైనే నిమా వేయించటం ఎతయినా అవసరమిస్తుంది.

ప్రభుత్వ ఆసుపత్రులకు ఆసుపత్రి అధికారుల ఏర్పాటు చేసే సలహా సంఘాలలో అన్ని వర్గాల ప్రతినిధులు, దినపత్రికా విలేఖరులలో ఈ సంఘాలు పునరుద్ధరించి యివి చేసే నిర్ణయాలను ఆసుపత్రి అధికారులు అమలు చేసేందుకు ప్రభుత్వం జి. ఓ. ను పాస్ చేయాలి.

డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసుకు అనుమతిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనులకు నియమించే విధానం వెంటనే రద్దు చేయాలి. ప్రైవేటు ప్రాక్టీసు నిలిపివేసినందుకు ఆసుపత్రే డాక్టర్లను వారి వారి శ్రేణులు, ప్రత్యేకతలను బట్టి జీతాలకు తోడు అదనంగా 200 నుండి 500ల వరకు అదనంగా ప్రభుత్వం ముట్టజెప్పాలి. దీనివల్ల ప్రభుత్వంకు చెందిన ప్రైవేటు డాక్టర్లు ప్రాక్టీసు ప్రారంభించే అవకాశం ఏర్పడటం, అంతే గాక ఉద్యోగాలకు అమెరికాలాంటి దేశాలకు తరలివెళ్లటం కూడా తగ్గే వీలు ఉంటుంది.

గేట్ల వద్ద అంచాలు— అరికట్టాలంటే అధికారులు గేటు కావలి దారునిపై నిర్ణయ తీసుకోవటమేనంటారు. కాని అది సరయిన పద్ధతికాదు.

రెగ్యే పాటుఫారం మీటకు వచ్చి వారు పాటుఫారం టిక్కెట్టు కొనాలి. పద్ధతి ఉంది. యిదే పద్ధతిలో ఆసుపత్రిలోకి వెళే విజిటర్సుకు, రోగులకు ఒ. పి. సి లకు కూడా 25 పైసల ఎంతైన రుసుం వసూలు చేసేందుకు టిక్కెట్టు అమ్మాలి. దీనివల్ల గేట వద్ద అంచాల బాధ వదలటమే గాక, ఆసుపత్రులకు పెద్ద ఆదాయం అభించుతుంది. ఈ మొత్తం రోగులకు మందులు, ఆసుపత్రి అభివృద్ధికి వినియోగించవచ్చు.

ప్రస్తుతంలో ఛాలవరకు ఆసుపత్రులలో రోగిగా చేరటం అంటే పెద్ద మొత్తం మింగినంత బాధపడుతున్నారు గత లేని నిరుపేదలు, ఉన్నవారు వైద్యులను తృప్తిపరచి వైద్యం చెయించుకుంటున్నారు. యిదీ ఈనాడు ప్రభుత్వ ఆసుపత్రులు గురించి ప్రజలు చెప్పుకుంటున్న సన్నసత్యాలు.

బి. యిడి. పరీక్షా ఫలితాలు

ఆర్యా, జనవరి 18 1975 వ నిర్వహించబడిన, బి.యిడి పరీక్షా ఫలితములు నేటి వరకు ప్రకటింపబడకపోవుట శోచనీయము.

విశ్వవిద్యాలయ నిబంధనల ననుసరించి పరీక్ష నిర్వహించిన 40 రోజులలోగా ఫలితములు ప్రకటింపబడ వలసియున్నది

ఇప్పటికైనను తాత్పరము పెద్దకు విశ్వవిద్యాలయ అధికారులు (ఉస్మానియా) సత్వరమే బి. యిడి పరీక్ష ఫలితములను ప్రకటించు ఏర్పాటు చేయుట మిక్కిలి ఆవశ్యకము.

పి. వీరన్న.

బావిలో బావి

ఆర్యా, 13.4.75 ఆంధ్రపత్రిక దినపత్రిక యందు లేఖలు శీర్షికలో ప్రచురితమైన "బావిలో బావి" లేఖను చూచి యీ లేఖ వ్రాయవలసి వచ్చినది. 'తాము ఏ వాడైనా గ్రామరు అనేది బోధించారా? విద్యాసంస్థలే గడ్డి తినే రకముగా మారితే అనే కొన్ని విమర్శను ఉపాధ్యాయులను కించిత్తు అవహేళన చేసినట్లుగా తోచకమానదు. పరీక్షలు జరిగే వరకు కూడ విద్యా సంస్థలలో ఉపాధ్యాయులు అనబడేవారు వుంటారనిన్నీ వారి బోధనా శక్తి అంతవరకు జ్ఞప్తికి వచ్చి యుండవలెనేమో—

యీ నాటి ఉపాధ్యాయుని బాధ్యతలు కూడ చాల పెరిగినవి. వానితోబాటు విద్యార్థులలో క్రమ శిక్షణ, ఉపాధ్యాయులు ఎడ గౌరవము చాలవరకు సడలినట్లు తోచకమానదు. పరీక్షలు జరిగే వరకు కూడ విద్యా సంస్థలలో ఉపాధ్యాయులు అనబడేవారు వుంటారనిన్నీ వారి బోధనా శక్తి అంతవరకు జ్ఞప్తికి వచ్చి యుండవలెనేమో—

ఏది యేమైనప్పటికీ మన ప్రవంచ తెలుగు మహాసభలు నూతన తెలుగు సంవత్సరాదితో ప్రారంభమయి చురుకుగా సాగడము మనం ఎరము గర్వించ దగ్గ విషయము.

ఈ కీర్తి మన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుగార్కి విద్యామంత్రికి ఉన్న సహాయమునకు తోడ్పడిన సినీ తారలకు కవులకు, ఈ మహాసభలలో పాల్గొన్న ప్రేక్షక లోకానికి, మన తెలుగు గడ్డ అయిన భాగ్య నగరానికి దక్కింది.

డా. గొర్తి శంకరనారాయణరావు, గుడివాడ, కృష్ణాజిల్లా.

ఆడిపోసుకో నవసరంలేదు

ఆర్యా, 14.4.75 పత్రికలో తెనాలి నుంచి "అమని" తమ లేఖలో శ్రీశ్రీ తెలుగుభాష సంస్కృతుల పయిన సామాన్య ప్రజలకి అభిమానం కలుగటానికి ఏమిటి చేశారని అడిగారు.

కవులు అందరూ ప్రజాకవులు కారు. తిక్కన, నన్నయ్య మొదలయిన వారు కందుకూరి, గురజాడల వలె ప్రజా కవులుగా పరిగణింపబడలేదు. శ్రీశ్రీ మహాకవి, ప్రజాకవి. ఆయన తెలుగు జాతి మీద, సంస్కృతి మీద గవురవం లేదను కోవటంలో అర్థం లేదు.

తెలుగు సభలలో రచయితలకి అందరికీ ప్రవేశం కలుగలేదని ఖండించిన వారిలో శ్రీరంగం శ్రీనివాసరావుగారు ఒకరు. అయినని ప్రత్యేకంగా ఆడిపోసుకోనవసరం లేదు.

ఎస్. కృష్ణమూర్తి, కేర్. ఎం. రామారావు, అడ్వకేటు, యిల్లందు, ఖమ్మం జిల్లా.

రచయిత్రులు అర్హులుకారా?

ఆర్యా, ప్రపంచ మహాసభలలో ఎంత మంది ఆధునిక రచయిత్రులని గవురవించారు? శ్రీమతులు సులోచనారాణి, సులోచన, రంగనాయకమ్మ, విశాలాక్షి, కౌసల్యదేవి, తదితరులు సన్మానాలకి అరులు కారా ?

కె. కాజానకి, విద్యాశాఖ, 41—144 కొత్తపేట, కర్నూలు.

మొర ఎవరిదో

ఆర్యా, ఈ మధ్య సినిమా ఆపరేటర్ సామాన్య చదువుగల్గి పరీక్షను గట్టెక్కక పరీక్షలు జరుపుతామని, ఆం. ప్ర. గవర్నమెంటు చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరు ఫర్ సినిమాస్ డిపార్టుమెంటు వాళ్లు ప్రకటన చేశారు. ఆ ప్రకటన చదివి ఆపరేటరు శిక్షణలో యున్నవారు అప్లికేషన్‌లు తెప్పించుకొని, బ్యాంకులో 15 రూ. చలానాలు కట్టి అప్లికేషను, పంపితే నూటికి 10 మంది మాత్రమే పరీక్షలకు హాజరు కావలసినదిగ పంపి నారు. ఈ విధంగా చేయటం వలన గవర్నమెంటు ఆదాయం కోసం చెస్తున్నట్టు ఉన్నది. మిగతా 90 మందికి అప్లికేషన్లు తీసుకున్నానని గాని, తీసుకోలేదని గాని తెలియపర్చలేదు. గవర్నమెంటుకు రు. 15. చెలించిన వారికి 25 నయాపైసలు ఖర్చు పెట్టలేదన్నమాట ఇది రాత్రి పగలు కష్టపడి పని చేసుకొనే వళ్ళ కన్నీటి వ్రాతలు. 'కంచె చేను మేస్తే, కాపరి మాత్రం ఏం చెస్తాడు, ఈ అన్యాయం ఎవరితో మొర పెట్టుకోవాలి?

ద్రోణంరాజు సంజీవరావు, బాపట్ల, గుంటూరు జిల్లా.

తెలుగు సినిమాలు

ఆర్యా, 29.3.75 వ తేదీ నాటి శ్రీ ఆజెన్నగారి లేఖ పై 15.4.75 వ తేదీన తమ అసంతృప్తిని వెలడి చేస్తూ శ్రీ సీతారామశాస్త్రి గారు వ్రాసిన జవాబు సమంజసంగానే తోచింది. వారి కోరిక మేరకు 1974 లో హిందీ చిత్రాల ఆధారంతో తెలుగులో నిర్మింపబడి కొంత డబ్బుతిన్న చిత్రాలు:

(1) పల్లెటూరి చిన్నోడు (గొప్ప), (2) కన్నవారికలలు (ఆరాధన) (3) పల్లే పడుచు (గాయ్ అవుర్ గోరి) బిలేత తమిళం కన్నడం చిత్రాల ఆధారంతో నిర్మింపబడిన జీవితరంగం, స్త్రీగవురవం, కొడెనాగు, అమ్మాయి పెళ్ళి, తులాభారం, చందన మొదలగు చిత్రాలు కూడాఅంత బాగా పోలేదు. వీటి అనుభవాన్ని బట్టి అయినా మన తెలుగునిర్మాతలు తెలుగు చిత్ర పరిశ్రమను కొక ప్రత్యేకతను అస్తిత్వాన్ని స్వావలంబనను ఏర్పర్చడానికి కృషి చస్తారని ఆశిస్తాను.

నిమ్మాల వెంకటరత్నం, నరసాపురం.

రాయలసీమ సెంట్రల్ జెయిల్

ఆర్యా, కొంతకాలం క్రిందట రాష్ట్ర జైళ్ల శాఖ మంత్రి శ్రీ అనిపిపాషా కడపకు వచ్చినప్పుడు స్థానిక పత్రికేతరేయులు, ప్రభుత్వం నూతనంగా నెలకొల్పదలచిన సెంట్రల్ జెయిల్‌ను సిద్ధపటం కోటలో ఏర్పాటు చేయాలని సూచించారు. మంత్రి ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తానని చెప్పినట్లు వార్త.

ప్రస్తుతం నూతనంగా స్థాపించదలచిన సెంట్రల్ జెయిల్‌ను అనంతపురములో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది.

కావున ఈ నూతనంగా నెలకొల్పదలచిన సెంట్రల్ జెయిల్‌ను పైన సూచించినట్లు సిద్ధపటంలోనే నెలకొల్పితే రాయలసీమలోని మరొక ప్రదేశాన్ని అభివృద్ధి చేయడానికి దోహదం అవుతుంది

కాకుటూరు సుబ్రహ్మణ్యం, జర్నలిస్టు సిర్పూర్ — కాగజనగర్, అదిలాబాదు జిల్లా.

పరీక్షల సక్రమ నిర్వహణకు విద్యార్థుల సహకారం
-ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ విజ్ఞప్తి

హైదరాబాద్, మే 10 : ఉస్మానియా విశ్వవిద్యాలయం అండర్ గ్రాడ్యుయేట్ పరీక్షలను అక్రమాలు ఏవీ జరుగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు విద్యార్థులంతా తోడ్పడాలని విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ పింగళి జగన్మోహన్‌రెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

విశ్వవిద్యాలయం గౌరవ ప్రతిష్ఠలు పెంచవలసిన బాధ్యత విద్యార్థులపైన వున్నదనీ, వారు ఆవిధంగా మలుచుకోవాలనీ ఆయన ఒక పత్రికా ప్రకటనలో ఉద్బోధించారు. విద్యార్థులు పరీక్షలలో అక్రమాలకు పాల్పడే పక్షంలో పరీక్షలు రద్దు చేయవలసి వస్తే నెంటనే తిరిగి పరీక్షలు పెట్టడం అనేది జరుగదనీ, ఆ విద్యార్థులు వచ్చే ఏడు మామూలుగా జరిగే పరీక్షలకి మళ్లీ హాజరు కావలసి వుంటుందనీ ఆయన హెచ్చరించారు. పరీక్షల తనిఖీ అధికారులు పరిస్థితినిబట్టి అవసరమయిన నిర్ణయాలు అక్కడికక్కడే తీసుకునే అధికారాలు వారికి అప్పగించామని శ్రీ జగన్మోహన్‌రెడ్డి చెప్పారు.

మంత్రి శ్రీ లక్ష్మీదేవి పర్యటన

హైదరాబాద్, మే 10: రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖామంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి రేపు ఉదయం విజయవాడ వెడతారు. సాయంత్రం మచిలీపట్నం, కల్వపాముల సందర్శించి విజయవాడ తిరిగి వస్తారు. 12 న ఏలూరు వెళ్ళి, అక్కడినుండి కొయ్యలగూడెం, కన్నాపురం వెళ్లతారు. సాయంత్రం విశాఖ తిరిగి వస్తారు.

వడదెబ్బకు ఉపాధ్యాయుని మృతి

పట్నా, మే 11: మొన్న శుక్రవారం హజారీ బాగ్‌లో వడదెబ్బకు గురి అయి నలుగురు మరణించారు. ఈ నలుగురితోకలిసి బీహారులో వడదెబ్బతో మరణించినవారి సంఖ్య 26 అయింది.

ఈ నలుగురిలోను ఇద్దరు హజారీబాగ్ పట్టణంలోనే మరణించారు. జైన్‌స్కూల్‌లో ఒక ఉపాధ్యాయుడు స్కూలునుంచి మధ్యాహ్నం తిరిగివస్తూ ఎండలో యింటికి వస్తుండగా మరణించాడు. స్కూలునుంచి యింటికి వస్తున్న మరొక ఎనిమిదేళ్ల అమ్మాయి ఎండదెబ్బతో మరణించింది. తక్కిన రెండు మరణాలు హజారీబాగ్ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో సంభవించాయి. ఏప్రిలుమాసంలో జీవితాన్ని స్థంభింప చేస్తూ ఉష్ణోగ్రత 42 సెంటిగ్రేడ్ వరకు పెరిగింది.

పట్నం నెడతారు. 14 ఉదయం అక్కడి నుండి శ్రీకాకుళం వెళ్లతారు. 15 న కాకినాడ వెళ్లి, 17 తేదీన హైదరాబాద్ తిరిగి వస్తారు.

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. వైశాఖ శుద్ధ పాడ్యమి 1975 మే 12 సోమవారం శుద్ధ పాడ్యమి వ. 12.41, కృత్తిక వ.1. శుద్ధ పాడ్యమి వ. 12—41, కృత్తిక ఎం. 1—43 వర్జ్యం లేదు.

1975 మే 13 మంగళవారం శుద్ధ విదియ వ. 12—20, రోహిణి వ. 2.02, వర్జ్యం ఉ. 5.56ల 7.30కు, వర్జ్యం సా. 7—37 ల 9—23కు.

శుభలేఖలు

12-5-1975 సోమవారం

శా॥ సం. 1897 వైశాఖ మాసం 22 ఈ మేషం:— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి.

* వృషభం:— మీ కార్యక్రమాలు బాగుంటాయి. సాటివారిలో గౌరవం అభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం:— ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం:— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. ఆరోగ్యం బాగుంటుంది.

* సింహం:— స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల వ్యక్తులను కల్సుకొంటారు.

కన్య:— వృత్తి వ్యాపారాల్లో అనుకూలత అభిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ

అసంతృప్తివాదులపై ప్రధానికి బహుగుణ వర్గం ఫిర్యాదు

న్యూఢిల్లీ, మే 11: ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ రాజకీయాల్లో వివాదాస్పదుని అందుకున్నారని చెప్పవచ్చు. అసంతృప్తి వర్గంవారు ముఖ్య ప్రధానిని కలుసుకొని ముఖ్యమంత్రిపై వార్తాపత్రికలు కథనాలు వేసే విన్న ముఖ్యమంత్రి పరి యులైన 30మంది ఎం. పీలు, నది నుండి ఎం. ఎల్. ఎలు ప్రధానిని నేడిపిడిగా కలుసుకొని రాష్ట్రంలో తలెత్తిన రాజకీయ సంక్షోభాలకు సత్వర పరిష్కారాన్ని అరి ంచారు. సమస్య త్వరగా తేల్చబడక పోతే రాబోవు సార్వత్రిక పార్టీ విజయావకాశాలు దెబ్బతినగలవని వారు అధి ప్రాయ పడుతున్నారు.

ముఖ్యమంత్రి బహుగుణకు వ్యతిరేకంగా వస్తున్న ఆరుగురున్న ప్రచారం దురు ద్దేశంతో కూడినదని వారు ప్రధానికి చెప్పి నట్లు తెలుస్తున్నది.

మంత్రివర్గంలో స్థానాలు నిరాకరించ బడినవారు, ఘనాంస్కరణల చట్టం అమలు తీరు దెబ్బతినేవరూ అసంతృప్త వర్గంగా ఏర్పడారైనారని వారు అన్నారు.

కొంతమంది కేంద్ర మంత్రులు తరచు లక్నో యాత్రలు చేస్తూ అక్కడి రాజకీయ వాతావరణాన్ని కలుషితం చెస్తున్నారని శ్రీ రాయ్‌ఘాన్ (ఎం. పి.) ప్రధానికి ఫిర్యాదు చేశారు. ఈ కేంద్ర మంత్రులు రాష్ట్రంలో మితిమీరిన రాజకీయ జోక్యం కలుగజేస్తున్నారని కూడ ఆయన ఆరోపించారు.

ఎన్నికలు అట్టిదూరాన లేని ప్రస్తుతపరి స్థితిలో రాష్ట్రంలో పార్టీకి నాయకత్వం వహించి గెలిపించగలిగింది, ముస్లిం ఓట్లను ఆకట్టుకో గలిగింది ఒక శ్రీ బహుగుణమాత్రమే నని శ్రీ అల్లికర్ ఆలీ ఖాన్ ప్రధానికి చెప్పారు.

ప్రభుత్వ త్రైతినిధులు, పార్టీ ప్రతినిధులు ముగ్గురేసి చొప్పున గల ఒక సంయోజక నియమించి దాని ద్వారా శ్రీ బహుగుణపై గల ఆరోపణలను పరిష్కారం చెయుటే బాగుం టుందని శ్రీ ఆర్. కె. సిన్హా ప్రధానికి సూచించారు.

జెడ్పీ చైర్మన్ పార్టీలో మె జారిటీ మద్దతు గల శ్రీ బహుగుణ ముఖ్యమంత్రిగా కొనసాగటం రాష్ట్రానికీ పార్టీకీ శ్రేయోదాయకమని స్వామీ బ్రహ్మానంద చెప్పారు.

ఇదిలా వుండగా శాసన సభా పక్షంలో తన మెజారిటీని నిరూపించుకో గలనని ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ చేసిన ప్రకటన ఆధారంగా వుందని 16మంది ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ శాసన్సభ్యులు యిచాత ఒక ప్రకటన చేశారు.

మెజారిటీ మైనారిటీలతో తనకు నిమిత్తం లేదనీ, ప్రధాని క్షాసాన్ని కోల్పోయిన వారు కేంద్ర వెబ్బమంత్రి తిత్వానికి రాజీనామా చేయగలరనీ శ్రీ బహుగుణ యిటీవల చేసిన ప్రకటనను వారు గుర్తు చేశారు.

అధికార వర్గం అధికారాల సమసరించి వ్యవహరించగాం అనేది ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్‌లో ఎన్నున్న సమాచారమనీ, ఈ పరిస్థితిని ముఖ్యమంత్రి కాదన ఒలిస్తే కమాలను ఎదుర్కొవటానికి రాజుసిద్ధంగా వున్నామనీ వారు అన్నారు. ఆవిధమైతే నాయకత్వ సమస్యను తేల్చటానికి త్వరలో పిర్యాలు కానున్న శాసన సభాపక్ష సమావేశానికి ఎ. ఐ. సి. సి. ప్రతినిధిని పంపవలసిందిగా తాము అర్థించగలమని కూడ వారు స్పష్టం చేశారు.

శంకరజయంతి

శ్రీ దిశంకరుల జయంతి ఉత్సవం మే 12 నుంచి 16 వరకు నల్లగుంట శృంగేరీ శంకర మఠములో జరుగగలదని శ్రీ వి. నరసింహ ఆయర్ వ్రాస్తున్నారు. పండిత శ్రీ అనుముల రామనాథ శాస్త్రి అయిదు రోజులు శంకర భాష్య ప్రవచనం చెస్తారు.

నేటినుండి కొత్త రు. 100 నోట్లు జారీ

బొంబాయి, మే 11: రిజర్వు బ్యాంకు వారు రేపటినుండి పందరూపాయలనోట్లను కొత్త డిజైన్‌లో విడుదల చేస్తున్నారు. రు. 50 నోట్లను కూడా త్వరలోనే విడుదల చేయగలరు.

కొత్తనోట్లను ఇంటాగ్లియో పద్ధతిలో తయారు కాగితంపై ముద్రిస్తారు. ఈ పద్ధతి వల్ల నోటు దీర్ఘకాలం చెడిపోకుండా వుండ గలదు.

కొత్త పందరూపాయి నోటు యిప్పటి నోటు సైజులోనే వుంటుంది. అయితే నాలుగు మూలలా తప్ప విడిచి కాగితం అంతా ఎరికా ముద్రణ వుంటుంది. ఆశోకస్తంభం వాటర్ మార్క్‌లోనూ, నోటుపై వుండే దారపు గుర్తులోనూ మార్పు లేదు.

ప్రస్తుతం చెలామణిలో వున్న పందరూపాయల నోట్లుకూడ రిజర్వు బ్యాంకు కార్యాలయాలనుండి జారీ చేయబడ గలవు. అవికూడ చలామణిలో వుంటాయి.

కత్తీనూనె స్వాధీనం

హైదరాబాదు, మే 11: ప్రజారోగ్యం, కుటుంబ నియంత్రణ, ఆహారాల నియంత్రణ డైరెక్టర్ కార్యాలయానికి చెందిన నిఘా విభాగం ఈనెల 8వ తేదీన నగరంలోని తిలక్‌నగర్, నల్లకుంట ప్రాంతంలో 11 నూనె దుకాణాలపై దాడిచేసి దాదాపు 13 డబ్బాల కొత్త నూనె స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రపత్రిక హైదరాబాదులో జరిగిన సందర్భంలో సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణను అభినందించటానికి సాహిత్యకారులు ఏర్పాటుచేసిన సమావేశం దృశ్యం. చిత్రంలో (కీయుతులు డా. వేంకటావధాని, శ్రీ దే. రామానుజరావు, కుమారి కమల, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, డా. యోధారేని, శ్రీ ఎల్. వి. ఎస్. ప్రసాద్, శ్రీ ఎ. ఎల్. నరసింహారావు, శ్రీ తిరుమల రామచంద్ర. శ్రీమతి లింగదరి నరసతీదేవి, డా. పుత్రల శ్రీరామచంద్రుడు. ఇందులో లక్ష్మీ నరంజనంగారలను చూడవచ్చు.

లావోస్‌లో మంత్రులరాజీనామా

వియంతియేన్ మే 11: సైనిక శిక్షణ పొందుతున్న లావోస్ ఆఫీసర్ కేడట్ దళం ఒకటి నేడు తమ సైనిక శిక్షణాన్ని వదలి వేసి, నగరంలోని ఒక ప్రభుత్వ సౌంకేతిక కళాశాలను స్వాధీనంచేసుకున్నారు. దానిని విమోచన మండలంగా ప్రకటించారు.

ప్రధానమంత్రి సౌవన్న ఫూమా, రాజ్యాంగ దినోత్సవం సందర్భంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించటానికి నాలుగు గంటల ముందు యీ చర్య జరిగింది.

అల్లకల్లోలంగా ఉన్న లావోస్‌లో నిజమైన శాంతిని నెలకొల్పటంలో జాతీయ సారస్యము, అవగాహనల ప్రాముఖ్యాన్నిగురించి అయిన తన ప్రసంగంలో ఉద్ఘాటించారు.

తిరుగుబాటు దారులైన ఆఫీసర్‌కేడెట్లు నగర కేంద్రం నుంచి ఆరు కిలోమీటర్ల దూరంలో వున్న చిన్నమైన సైనికకేంద్రాన్ని విడిచి పెట్టటానికి కారణం వివరిస్తూ అయిదవ సైనిక ప్రాంతపు అధికారుల దున్నపనిని తాము ఎంతమాత్రమూ సహించలేక పోయామని వివరించారు.

అయిదవ సైనిక ప్రాంతపు కేంద్ర కార్యాలయం రాత్రి ఒక ప్రకటన చేస్తూ ఆ ప్రాంతపు సేనాని బ్రిగేడియర్ జనరల్ తోంగ్లిద్ చాక్ బెంగ్‌పాన్ తొలగింపబడ్డట్లు వెల్లడించింది.

దేశ ద్రోహులు అభివృద్ధి నిరోధకులుగా అభివర్ణించ బడిన సేనాని కోస్, ఆఫ్‌హే, చాక్ బెంగ్ బోన్‌లనుంచి తాము విముక్తి పొందినట్లు తిరుగుబాటుదారులు తమ ప్రకటనలో పేర్కొన్నారు. వీరు శాంతిని ఎప్పుడూ పరిఘటిస్తూ వచ్చారన్నారు.

లావోస్ సైన్యం ఉప సేనాధిపతి మేజర్ జనరల్ కౌప్రసిత్ అఫ్‌హే, ఆర్థిక మంత్రి సోస్ సకానిక్ న్ లు మరి పదవులకు రాజీనామా చేసినట్లు ఒక ప్రకటన తెలిపింది.

పదో ముగ్గురు మంత్రులు గూడా రాజీనామా చేశారని వచ్చే మంత్రివర్గ సమావేశంలో యీ రాజీనామాల వ్యవహారం పరిశీలించ బడుతుందని తెలుస్తున్నది.

అంతకుముందు వియాట్‌లావో వార్తాసంస్థ ఒక ప్రకటన చేస్తూ, వియంతియేన్‌లో కుట్ర పన్నటానికి రక్షణమంత్రి ఆలోచిస్తున్నట్లు ఆరోపించింది. ఈ కుట్రను లాయోరాజ బలపరచినట్లు, గూడా యీ వార్తాసంస్థ ఆరోపించింది.

ఇటీవల లావోస్ రాజధాని నగరంలో సంభవించిన ఉద్రిక్త పరిస్థితులు, సంపన్నులైన లావోస్ ప్రజలు విదేశీయులు దేశం నుంచి పలాయనానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ ఫ్రెంచ్‌లావో ఆరోపించింది.

భారత శాస్త్రజ్ఞుల కృషి ఫలితంగా కొత్త పద్ధతిలో చౌకగా కిరోసిన్ డీసెల్ ఉత్పత్తి

న్యూఢిల్లీ, మే 11: దేశంలో ప్రస్తుతం యిందనంగా విరివిగా లభించబడు తున్న పెట్రోలియం భారీ నిల్వలనుండి కిరోసిన్‌లు, డీసెల్ నూనెలను ఉత్పత్తి చేసే ఒక నూతన కార్యపద్ధతిని ఫరీదాబాద్ లోని కేంద్రీయ ఇంధన పరిశోధన సంస్థ వారు రూపొందించారు.

పెట్రోలియంలో కిరోసిన్ అనే పదార్థాన్ని వాడబలద్వారా పెట్రోలియం, డీసెల్ నూనెలను తయారు చేయటం అన్నది యింతవరకూ అనుసరించ బడుతున్న పద్ధతి. ఈ కెరోలిన్ అనే పదార్థం మనదేశంలో తయారు కావటం లేదు. అంతేకాక దాని ఖరీదెక్కువ.

అయితే యిప్పుడు మన శాస్త్రజ్ఞులు దేశంలోనే లభించే పదార్థాల మిశ్రమంతో ఒక సరికొత్త కెరోలిన్‌ను కనిపెట్టారు. దీనికయే ఖర్చుకూడ తక్కువ.

మన వారు కనిపెట్టిన కెరోలిన్‌ను కొత్త పద్ధతిలో వాడటంవల్ల ఉత్పత్తుల నాణ్యం పెరుగగలదని తెలుస్తున్నది.

సుశిక్షితులైన కాంగ్రెస్ కార్యకర్తలు

-పి. వి. ఉద్బోధ

గ్వాలియర్, మే 11: దేశంలో వివిధ రంగాలలో కాంగ్రెస్ పరాయణత్వం కొనసాగించటానికి సమర్థులైన, సుశిక్షితులైన క్రమ శిక్షణలో గూడిన పార్టీ కార్యకర్తలను తయారు చేయవలసిన అవసరాన్ని గురించి అఖిలభారత కాంగ్రెస్ సంఘం కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు ఉద్ఘాటించారు.

ప్రతిరాజకీయపార్టీకి క్రమశిక్షణలో గూడిన బలం అవసరమనీ, కాంగ్రెస్ వివరంలో సేవాదళ, యువ జనులకను నిర్మించగలదనీ మూడు రోజుల కాంగ్రెస్ సేవాదళ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ నరసింహారావు చెప్పారు.

ఈ సమావేశాన్ని ప్రారంభించవలసిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా, గుజరాత్ ఎన్నికలను పార్టీ అభ్యర్థుల జాబితాను ఖరారు చేసేపనిలో నిమగ్నులై వుండటం వల్ల ఢిల్లీనుంచి రాలేకపోయారు.

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. కె. శర్మ, మధ్యప్రదేశ్ సేవాదళ్ మండలి అధ్యక్షుడు శ్రీ సుందర్ ప్రభృతులు యీ సమావేశంలో ప్రసంగించారు.

అఖిలభారత సేవాదళ్ ఆర్గనైజర్ శ్రీ ఉమాప్రసాద్‌తివారీ, ఆరంభంలో మాట్లాడుతూ యిప్పుడు అక్ష సంఖ్యాబలం గల సేవాదళ్, యీ సంవత్సరా తానికి 50 లక్షలకు పెరగగలదని ఆశిస్తున్నామన్నారు.

16 రాష్ట్రాలనుంచి దాదాపు 565 మంది ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొంటున్నారు.

—o—

కడపలో బియ్యము చక్కెర పంపిణీ కార్యక్రమం

కడప, మే 11: కడప మునిసిపల్ ప్రాంతాలలోను, తాలూకా కేంద్రంలోను మే నెలకు బియ్యము, చక్కెర, పంపిణీ కార్యక్రమాన్ని గురించి పౌర సరఫరాల అధికారులు వివరించారు.

మునిసిపల్ ప్రాంతాలలో తక్కువ ఆదాయవర్గం వారికి కార్డుకు 10 కేజీల బియ్యము, తాలూకా కేంద్రంలో కార్డుకు 5 కేజీల బియ్యము పంపిణీ చేస్తారు. చక్కెర మామూలు పద్ధతి ప్రకారం సరఫరా చేయబడుతున్నది.

కడప మునిసిపాలిటీకి ఆనుకొని వున్న శంకరపురం, చిన్నచౌక్, ముత్తాసువల్లి, చెమ్ముమియాపేట,— 3నుంచి7 వార్డులు అక్కడివిల్లలాంటి గ్రామీణ ప్రాంతాలలోనూ కంట్రోలు సమస్యల పంపిణీవిషయంలో మునిసిపల్ ప్రాంతాలతో సమానంగాచూస్తారని చెప్పబడుతున్నది. (స్వ. వి.)

కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఇటీవల విజయవాడలో ఇంత పెద్ద అగ్ని ప్రమాదం సంభవించడం ఇదే ప్రథమం. ప్రమాదానికి కారణాలను గురించి అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడ బావాజీపేటలో ఘోరమైన అగ్నిప్రమాదం

విజయవాడ, మే 11: నేటి మధ్యాహ్నం ఇర్కాడ సత్యనారాయణపురం రైల్వేస్టేషన్‌కు ఎదురుగా శివరామ కృష్ణ క్షేత్రానికి అనుకుని వున్న బావాజీపేటలో జరిగిన పెద్ద అగ్ని ప్రమాదంలో సుమారు 150 పాకలు అగ్నికి ఆహుతి అయినాయి. 200 పైగా కుటుంబాల వారు నిరాశ్రయులైనారు.

నిన్న మధ్యాహ్నం వేళ వంటిగంటన్నర ప్రాంతంలో ఎండ నిప్పులు చెరుగుతున్న సమయంలో బావాజీపేటకు ఈశాన్యప్రాంతంలో నిప్పంటుకుని నిమిషాలమీద ఎత్తయిన తుంటలు ఆకాశానికి ఎగ బ్రాకాయి. ఎర్రని ఎండవేళ, పిడిలోకి వచ్చే ధైర్యం వాళ్ళ ఇళ్లలో తలదాచుకుంటున్న ప్రజలు ఆకస్మాత్తుగా ఈ అగ్ని ప్రమాదం సంభవించి గాలితోడులో త్వరిత గతిన మంటలు ఆ ప్రాంతమంతా వ్యాపించడంతో ప్రమాదం నుంచి ప్రాణాలతో తప్పించుకునేందుకు చాలా మంది కట్టు గుడ్డలతో బయట పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది మాత్రం తమ సామానులు కొంత సురక్షిత ప్రాంతానికి తరలించుకో గలిగారు.

ఈ ప్రమాదం జరిగిన స్థలానికి అగ్నిమాపకదళాలు వచ్చి సుమారు రెండు గంటల సేపు పోరాడి మంటలను అదుపులోకి తెచ్చి పాకలకు ప్రక్కన వున్న ప్రక్క ఇళ్ళు మంటలకు ఆహుతి కాకుండా కాపాడాయి. అయినా అగ్నిమాపక యంత్రాలు ఇంకా కొంచెం ముందుగా వచ్చి వుంటే ఈ ప్రమాద స్థాయి ఇంత తీవ్రంగావుండేది కాదన్న వ్యాఖ్య ఇక్కడివారు చేయడం వినిపించింది.

ఒక పెంకుటిల్లు, కట్టెల అంగడి కూడా నిన్న అంటుకున్నదని, వెంటనే మంటలను ఆర్పివేయడం వల్ల పెద్ద ప్రమాదం నివారింపబడిందని తెలిసింది. అగ్ని నష్టాన్ని గురించి అధికారులు అంచనా వేస్తున్నారు.

కలెక్టరు శ్రీ సంతానం, సబ్‌కలెక్టర్లు శ్రీ జెనర్జీ, మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్, శ్రీ జి. పి. రావు, ప్రభృతి ఉన్నతాధికారులు ప్రమాదం జరిగిన స్థలానికి వెళ్లి అగ్ని ప్రమాదానికి గురి అయిన వారికి సహాయ

అనంతపురంవద్ద నాలుగు లారీలుఢీ3గురుడ్రైవర్లమృతి

అనంతపూర్, మే 11: అనంతపురానికి నాలుగు మైళ్ళ దూరంలోవున్న వోడియం పేట గ్రామం వద్ద నాలుగు లారీలు గుద్దుకున్న దుర్ఘటన ఒకటి తెలియ వచ్చింది.

మూడు లారీల డ్రైవర్లు తమ శకటాలను రోడ్డుమీద ఆపి, మాట్లాడుకుంటూ వుండగా ఉల్లిగడ్డలు వేసుకొని వస్తున్న యింకొక లారీ అమాంతం వాటిని గుద్దివేసింది. ఈ సంఘటనలో ముగ్గురు లారీ డ్రైవర్లు అక్కడికక్కడే మరణించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

ఈ ప్రమాదం నిన్న తెల్లవారుజామున 2 గంటలు ప్రాంతంలో జరిగినట్లు తెలియ వచ్చింది. (స్వ. వి.)

హైదరాబాదు ఉష్ణోగ్రత

హైదరాబాదు, మే 11: రాష్ట్ర రాజధానిలో నేట అత్యధిక ఉష్ణోగ్రత 39 సెంటిగ్రేడుగా కొగగలదని వాతావరణ పరిశోధన శాలలో సమాచారమైంది. అత్యల్పోష్ణం 27 సెంటీగ్రేడుగా ఉంది.

మాయతి సంస్థకు ప్రత్యేక ఆదరణ చూపడంలేదు

చంద్రజిత్‌యాదవ్ వివరణ

న్యూఢిల్లీ, మే 11. మారుతి ఆటోమొబైల్స్ ప్రయత్నం ప్రత్యేక ఆదరణ చూపుతోందని ప్రధానిపై మాట పడకుండా నేను కాపాడుతున్నారని ఆరోపించడం అన్యాయమని ఉక్కు గనుల శాఖామంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ లోక్‌సభలో అన్నారు.

అది ఒక కంపెనీ. దానిని అలాగే చూడటం జరుగుతోంది అని ఆయన చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ మాట అన్నారు.

అన్నీ సరకు ఉక్కుకోసం మారుతి కంపెనీ ఏవి లేదీలో దరఖాస్తులు పెట్టిందీ, ఏవి అధికారులు ఎప్పుడెప్పుడు ఎంతెంత కోటా కేటాయించారు, అది ఎప్పుడెప్పుడు విడుదలైంది, తెలియ చేయ వలసిందని శ్రీ బాబు లడీకిల్ ప్రధాన ప్రశ్నపై ఈ ఉప ప్రశ్న వచ్చింది.

మంత్రి సమాధానం కోరిన వివరాలను లేదీల వారీగా తెలియ చేశారు. అయితే మంత్రి ఇచ్చిన లెక్కలు సరికావని, ఆయన ప్రధానికి మాటరాయండా రకే స్తున్నారని, సభను కావాలని తప్పుదారి పట్టిస్తున్నారని శ్రీ బాబు అన్నారు. గవర్నమెంటు అలాంటి వ్యాఖ్య చేయడం సరికాదని మంత్రి అన్నారు.

ప్రధానిపై ఆరోపణలు చేయడమే బాబు లక్ష్యమని సభాపతి వ్యాఖ్యానించారు.

జె. కె. ఇండస్ట్రీస్ షేర్ల అమ్మకం

న్యూ ఢిల్లీ, మే 11: జె. కె. ఇండస్ట్రీస్ రాజస్థాన్‌లోని కంకరోలీలో స్థాపించాలనుకున్న సిమెంటు ఫ్యాక్టరీకి మూలధనం కూర్చునిమిత్తం రూ. 4.73 కోట్ల విలువకు షేర్లను విస్తృతి నుంచి నిష్క్రయానికి పెట్టారు. రు. 10 లు విలువచేసే ఈక్విటీ షేర్లు 39,80,000, రూ. 100 లు విలువచేసే 11 శాతం రిడీమబుల్ కుమూలేటివ్ ప్రిఫరెన్సు షేర్లు 75,000 కొనదలుచుకొన్నవారికి అభిస్తాయి. కంపెనీ చైర్మన్ శ్రీ హెచ్. ఎస్. సింఘానియా ఈ మధ్య ఒక పత్రికాగోష్ఠిలో జె. కె. షేర్ ఫ్యాక్టరీ 1976 ఆగస్టు నాటికి సిద్ధం కాగలదని చెప్పారు. ఆ ఫ్యాక్టరీ సాలుకు 5 లక్షల టన్నుల, 5 లక్షల టన్నుల ఉత్పత్తి చెయ్యగలదన్నారు.

చెర్ల గుంటూరుమధ్య కొత్తబస్సు రూటు

హైదరాబాదు, మే 11: చెర్ల,గుంటూరు మధ్య ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారు ఒక బస్సు సర్వీసును ఇవ్వాళ్ల నుంచి ఆరంభించారు. కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ ఎస్. బి. రాజన్ ఈ సర్వీసుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ బస్సు చెర్లలో ఉదయం 6.30కు బయలుదేరి సాయంత్రం 3.30 గంటలకు చేరుకుంటుంది. గుంటూరులో ఉదయం 6.30కు బయలుదేరి సాయంత్రం 3.30 గం.లకు చేరుకుంటుందని కొత్త గూడెండిపోలేసేజరు శ్రీ పి.వి.నాగరాజన్ చెప్పారు.

ఆయుర్వేద చికిత్సాలయం

గద్వాల, మే 11: గద్వాల పట్టణం సలభయోలేల జనాభా కలిగిన మునిసిపాలిటీ. ఇక్కడ వున్న టవున్ డిస్పెన్సరీ ప్రజల అవసరాన్ని తీర్చలేకపోతున్నది. స్థానిక విశ్వహిందూ పరిషత్తు ఒక ఆయుర్వేద చికిత్సాలయాన్ని నెలకొల్పాలని ఆలోచిస్తున్నారు. తగిన భవనం లభించే వరకు తమ స్వస్థానంలో ఉచితంగా చికిత్స చేస్తానని డాక్టర్ యం. యల్లన్న వాగ్దానం చేశారు. (స్వ. వి.)

నగర వార్తలు

సంజీవయ్య స్మారక సప్తాహం

శ్రీ దామోదరం సంజీవయ్య స్మారక సప్తాహం రెండవ రోజు ఉత్సవం మొరికి నాడు నిర్మాలనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షుడు వనాల శాంతిసాగరం, ఆ పురమందలి కార్మికనాయకులు శ్రీ టి. అంజయ్య జరిపారు. శ్రీ ఎం. ఎ. క్వక్కార్ అధ్యక్షత వహించారు. శ్రీ సంజీవయ్య చిత్రపటానికి మంత్రి శ్రీ అంజయ్య శాసనసభ్యులు శ్రీమతి శాంతాబాయి పుష్పహారాలు సమర్పించారు.

పరిజనోద్ధరణకు, పతిత జనోద్ధరణకు శ్రీ సంజీవయ్య చేసిన కృషిని వారు ఉభయులు ప్రశంసిస్తూ త్వరలోనే గుడిసెవాసులకు స్థలాలు ఇవ్వ రాగలవనీ, అదే సంజీవయ్య కు తగిన స్మారకము కాగలదని మంత్రి చెప్పారు.

శ్రీ డి. ఎం. రాజు (నగర కాంగ్రెసు కార్యదర్శి) సంజీవయ్యకు జోహారులు అర్పించారు. శ్రీ పి. ఆర్. రామలింగం ఆశాపురి గుడిసెవాసుల సంక్షేమ సంఘం సన్మాన స్వాగత మిచ్చారు. శ్రీ జియాచాచా, ఎ. బాలరాజు, బోడిరాంగుప్త, హనుమంతరావు, చంద్రప్రకాశ్ మాట్లాడారు. శ్రీ చంద్రకాంత బసుత్కార్ అభినందనలు చెప్పారు.

నూనె దుకాణాలపై దాడి

హైదరాబాదులోని ప్రజారోగ్య కుటుంబ నియంత్రణ, డ్రగ్ కంట్రోలు డైరెక్టరేటులోని నిఘా విభాగం ఆదేశంపై మే 6వ తేదీ ఉదయం 11 నూనె దుకాణాలపై దాడి జరిపారు. వారిలో దిగువ తెల్పిన దుకాణాలలో వేరుశనగ నూనె, పొద్దుతిరుగుడు పువ్వు నూనె కల్తీ చేయబడినట్లుగా అనుమానించబడింది. రాష్ట్ర ఆహార పరిశోధనకు చెందిన పరిశోధకులు అక్కడికక్కడ నూనెలను పరీక్షించారు. దిగువ తెల్పిన ఆయా దుకాణాలలో ఆయా పరిమాణాలలో నూనె జప్తు చేశారు.

ఉస్మాన్‌గంజ్, హైదరాబాదు: శ్రీ కె. లింగప్ప రు. 4.00.00 విలువ చేసే 32 టిన్నుల వేరు శనగ నూనె.

బేగంబజారు, హైదరాబాదు, శ్రీమతి జసంతబాయ్ రు. 129 విలువ చేసే ఒక టిన్ కుసుమ నూనె.

బేగం బజారు, హైదరాబాదు, శ్రీ తిలక్ చంద్ గుప్త రు. 131.20 విలువ చేసే ఒక టిన్ వేరుశనగ నూనె, రు. 67.20 విలువ చేసే 8 కిలోల కుసుమ నూనె.

శంకరజయంతి

శ్రీ దిశంకరుల జయంతి ఉత్సవం మే 12 నుంచి 16 వరకు నల్లగుంట శృంగేరీ శంకర మఠములో జరుగగలదని శ్రీ వి. నరసింహ ఆయర్ వ్రాస్తున్నారు. పండిత శ్రీ అనుముల రామనాథ శాస్త్రి అయిదు రోజులు శంకర భాష్య ప్రవచనం చెస్తారు.

నల్గొండలో 'బోన్ మీల్' ఫాక్టరీ: కలెక్టర్ చే ప్రారంభం

హైదరాబాదు, మే 11: రాష్ట్రంలో ఎస్. ఎం. ఆర్. పద్ధతిలో ఉద్యోగులను నియమించే విధానం రద్దుచేయబడుతుందని, ఆయన అన్నారు. ఒక కార్మికుడు దాదాపు 10 నిమ్మ ఎస్. ఎం. ఆర్. పద్ధతితో కొనసాగడంవల్ల అగ్ర పోకర్యులు కోల్పోతున్నారని శ్రీ అంజయ్య అన్నారు.

జిల్లా విద్యుత్ వినియోగదారుల సమస్యల విషయంలో 5 రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం మే 15న ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్‌రామ్, ఆ సమావేశానికి వాయిదా వేశారు. అఖిల భారత కాంగ్రెస్ సంఘం సభలు జరుగుతూ ఉన్న ఉద్దేశం రెండూ కలిసి వస్తాయని అభిప్రాయం. ఈ సమావేశం అప్పుడు ఏర్పాటు అయిం

మానవసేవ ప్రాధాన్యం: నల్గొండ రెడ్‌క్రాస్ సభలో ఉద్బోధ

నల్గొండ, మే 11: మానవ సేవ సంబంధాన్ని నలుమూలలకు వ్యాపింపజేయవలసిన అవసరాన్ని గురించి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ కె. నారాయణరావు, నిన్న యిక్కడ జరిగిన ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవ సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

యుద్ధ సమయంలోను, శాంతి సమయంలోను గూడా ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రాంతీయ తదితర ఆనోదాలతో నిమిత్తం లేకుండా రెడ్‌క్రాస్ నిర్వహిస్తున్న సేవలను ఆయన శ్లాఘించారు. భారత రెడ్‌క్రాస్ సొసైటీ నల్గొండశాఖ కార్యదర్శి శ్రీ జి.ఎం. ఖాన్ నేడిక సమర్పించారు. అంతకు ముందు రెడ్‌క్రాస్ సొసైటీ చరిత్రను స్థానిక న్యాయవాది నల్గొండశాఖ వ్యవస్థాపకులలో ఒకరు అయిన శ్రీ సి. వి. రంగనాథ్ వివరించారు.

యువజన క్లబ్ కార్యదర్శి శ్రీ పి. రాజ. మోహనరావు, శ్రీ భాజామొహియుద్దీన్ డా. రంగనాయకులు గూడా ప్రసంగించారు, (ఎ.ఎస్.ఎన్.)

ప్రొద్దుటూరు మాజీ శాసన సభ్యుని హత్య కేసు: మరికొన్ని అరెస్టులు

కడప, మే 11: ప్రొద్దుటూరుకు చెందిన మాజీ శాసన సభ్యుడు శ్రీ ఆర్. సుబ్బారెడ్డి హత్య సందర్భంగా పోలీసులు ఇంతవరకు నలుగురిని అరెస్టు చేశారు. ఈ హత్య ఏప్రిల్ 14న జరిగిన విషయం పాఠకులకు విదితమే. హత్యకు సంబంధం వున్నదీ అనుకున్న కార్మికనాయకుడు డా. ఎస్. ఎం. రమణారెడ్డి అంతకుముందే తనకు తానుగా వెళి పోలీసులకు లొంగిపోయారు. ఇప్పుడు అతను న్యాయ నిర్బంధంలో వున్నారు.

ఈహత్యలో మున్సిపల్ ఆరోగ్యశాఖాధికారి డా.సి.వి.కృష్ణ రెడ్డి ప్రమేయంకూడా వుందని పోలీసులు అనుమానం అరోపణ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన తక్కిన ముగ్గురు— శ్రీయుతులు ఎస్. సుబ్బరాయుడు, ఎస్. ప్రభాకరసింహారెడ్డి, శ్రీదాములు.

ఈ హత్య ప్రొద్దుటూరులో పెద్ద సంచలనం రేపింది. స్థానిక డాక్టర్లు ఇద్దరు హత్య కేసులో చిక్కుకున్నారు. గౌరవవృత్తిలో వుంటూ హత్యతో సంబంధం పెట్టుకున్న డాక్టర్లపై ప్రజలు తీవ్రంగా చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ డాక్టర్ల సంఘం డి. డి. శాఖ దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

పీడ్కోలు సభ

కర్నూలు, మే 11: ఈ ప్రాంతంనుంచి బదిలీ అవుతున్న పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ జనరల్ శ్రీ పవిత్రన్ గౌరవార్థం ఒక పీడ్కోలు సభ జరిగింది. సభకు జిల్లా కలెక్టరు శ్రీ కోసలరామ్ అధ్యక్షత వహించారు. క్రమశిక్షణ అభివృద్ధికి పవిత్రన్ ఎంతో కృషిచేశారనీ, కొత్తగా ఏర్పడబోయే పెద్దపల్లి కర్నూలు జిల్లాలో పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పవిత్రన్ ఈ సందర్భంగా ప్రకటించారు.

కిర్లోస్కర్

ట్రాక్టర్ డి 4006 K

సేల్స్ & సర్వీసు
కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్,
338, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500 003.



ఎక్కువ పని చేయించండి అధిక లాభాలు పొందండి

కిర్లోస్కర్ ట్రాక్టర్—పశ్చిమ జర్మనీ సాంకేతిక సహకారంతో నిర్మించబడినది. ఎక్కువ పని చేయటానికి ఆదర్శవంతమైన ట్రాక్టరు.

ఒక ఎకరం పొలము కేవలము ఆరు నుండి ఏడు లీటర్ల డీజిల్‌తోనే దున్నవచ్చును. ఎగుడు దిగుడు రోడ్డుపై 12 టన్నుల లోడును ఒక మైలు దూరం రవాణా చేయటానికి ఒక లీటరు డీజిల్ మాత్రమే కిర్లోస్కర్ ట్రాక్టర్ తీసుకొంటుంది. ఈ ట్రాక్టరుకు ఎయిర్ కూల్డ్ ఇంజను వుండుట ఒక ప్రత్యేకత!

ఈ గుణాలన్నీ వుండుట కిర్లోస్కర్ ట్రాక్టర్ యొక్క విశిష్టత.

- డీజిల్ మరియు లాగుచేతల ఖర్చు తక్కువ.
- దృఢమైన తయారు.

ఉత్కృష్టమైన సేవ మరియు బలము.

బ్యాంకు ద్వారా ఋణాన్ని పొందటానికి సహకరించబడును.

తయారు చేయువారు:
కిర్లోస్కర్

భారత్ విద్యాసంస్థల నుండి ఒక శుభ వార్త!

బాలురకు, బాలికలకు సుస్థిరమైన ఇంజ్లీషు మీడియం స్కూలు. న్యూఢిల్లీ, సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారిచే గుర్తింపబడినది. మంచి విద్యాబోధన, ప్రమాణాలు, క్రమశిక్షణకు ఈ స్కూలు పేరుపొందినది. మంచి విద్యాబోధన, ప్రత్యేక పర్యవేక్షణ, శిక్షణ. నర్సరీ నుండి XI స్టాండర్డు వరకు తరగతులు. బోధించు భాషలు: హిందీ, తమిళం, తెలుగు. అన్ని హంగులు గల రేడియోలు. బాలురకు, బాలికలకు వేర్వేరుగా ప్రవాంతములు సమాన్యలు ఏవనతి, బస్సుసౌకర్యములు కలవు. ప్రాస్పెక్టస్, దరఖాస్తులకు రు. 3—00.

భారత్ హయ్యర్ సెకండరీ స్కూలు.

6–8, కాశుబాబాలేన్యూ, అడయార్, మద్రాసు-600020. టెలిఫోన్: 413081.
బ్రాంచి: కేథడ్రల్ రోడ్, మద్రాసు—600086. టెలిఫోన్: 443780.

భువన ఆర్టిస్టిక్ క్రియేషన్స్ సమర్పణలో

సౌభాగ్యవతి

నిర్మాత: పినిశెట్టి శ్రీరామమూర్తి దర్శకత్వం: పి. నాగభూషణం యాదవ్

తప్పక చదవకండి! మహిళాలోకాన్ని విపరీతంగా ఆకర్షిస్తున్న చిత్రం!



తప్పులోనే వాడు భారత దేశంలోను, తూరినేడు విజయవాడలో కూడా ప్రతికలచే ప్రజలచే వేనోళ్ల ప్రశంసించబడినది.
ప్రారంభ ప్రదర్శన బహుముఖంగా దిగ్విజయం పొందింది.
నేటి నుండి రోజూ 3 ఆటలు: మ. 3-30, సా. 6-30, రాత్రి. 9-30గం॥
విజయవాడ పి. డబ్ల్యు. డి. గ్రౌండ్స్‌లో

జెమినీ సర్కస్ (ఫోన్ 72592)

సర్కస్ చరిత్రలోనే అపూర్వమైన గొప్ప ప్రదర్శన

రేట్లు: స్పెషల్ క్లాస్: రు. 6/— డ్రస్ సర్కిల్: 4-50 1వ తరగతి: రు.3–50
2వ తరగతి: రు. 2–50 గ్యాలరీ: రు. 1–25.
1రూం. లోపు పిల్లలకు స్పెషల్ క్లాస్: రు. 4.50, డ్రస్ సర్కిల్: రు. 3.50, 1వ తరగతి రు. 2.50
2వ తరగతి: రు. 1–50, గ్యాలరీ: 0–50
రోజూ ఉదయం 9 నుండి 11 వరకు మరలా రాత్రి 7 గంటల వరకు స్పెషల్ డ్రస్ సర్కిల్, 1వ తరగతులకు సర్కస్ వద్ద అడ్వాన్సు బుకింగ్ కలదు.

శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రికి మద్రాసులో ఘన సన్మానం

మద్రాసు, మే 11: శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి ఆధ్యక్షతన మద్రాసు నగరంలో ఒక సభ ఏర్పాటు చేసి వారి సాహిత్య సేవలను కొనియాడారు. తెలుగు కవి సామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి చేతి మీదుగా శ్రీ కృష్ణశాస్త్రి గారికి పట్టాభిషేకం చేసి, వారి సాహిత్య సేవలను కొనియాడారు.

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి గ్రంథాలను అన్ని గ్రంథాలయాలలోను, విద్యాలయాలలోను వుంచవలసిన ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. శ్రీ కృష్ణశాస్త్రి అభిమానులు ఆయన తిక్కిన రచనలకూడా ప్రచురించాలని పట్టుపట్టి ఇచ్చారు.

ఈ సభకు కేంద్రమంత్రి బ్రహ్మానంద రెడ్డి వచ్చి ప్రారంభోత్సవం చెయ్యవలసి వుంది. కాని, రాలేకపోయారు. ఆ యన పంపిన అభినందనలను శ్రీ గోపాలరెడ్డి చదివారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి పంపిన సందేశంలో ఆంధ్ర శాలువాను ప్రముఖ సినిమా నటుడు శ్రీ జగ్గయ్య శ్రీ కృష్ణశాస్త్రికి కప్పి సన్మానించారు.

సన్మానసంఘం తరపున శ్రీ జగ్గయ్య స్వాగతం చెప్పారు. అనేక సాహిత్య సంస్థలు శ్రీ కృష్ణశాస్త్రిని పూలమాలలతో అలంకరించారు.

మద్రాసు హైకోర్టు జడ్జి జస్టిస్ రామప్రసాదరావు, శ్రీయుతులు దాశరథి, హనుమచ్ఛాస్త్రి, ఎం. ఎస్. రెడ్డి, ఎం. అనంతశ్రీపతులు కృష్ణకుమారి, లక్ష్మీకాంతమ్మ—శ్రీ కృష్ణశాస్త్రిని సన్మానించినవారిలో వున్నారు.

నిజామాబాద్‌లో అంతర్జాతీయ మహిళా ఉత్సవం

నిజామాబాద్, మే 11: మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా ఉత్సవాన్ని స్థానిక ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేశారు. సభకు జిల్లా మహిళా సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి డి. సైదులవాగనం అధ్యక్షత వహించారు. డా. రూనీవేణి ప్రసంగించారు. కామారెడ్డి చిల్డ్రన్‌హోమ్ పిల్లలు బుర్రకథ చెప్పారు. నాటికలు, పాటలు, జానపద గీతాలలో గెలుపొందిన మహిళలకు జిల్లా కలెక్టరు శ్రీమతి లక్ష్మీపెంటయ్య బహుమతులు పంచిపెట్టారు.

గుజరాత్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్‌పై విచారణకు సంఘం

అహ్మదాబాద్, మే 11: గుజరాత్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు శ్రీ శంకర్‌భాయ్ జి. పటేల్ పైచెప్పిన కొన్ని ఆరోపణలను పరిశీలన చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జి. జె. దివాన్‌తో ఏకసభ్య విచారణ సంఘాన్ని నియమించింది.

పరిగిలో పల్లెలలో ... కోయజాతివారిలో కలిసిమెలిసి చెరువుపట్టుకు మంచి కోసం సంబరంలో పాల్గొనడం తం.

పరంగల్లు జిల్లా కొత్తపల్లిలో విద్యార్థులతోపాటు మట్టి తవ్వకం, బొబ్బరుంలో పాల్గొన్న కోయవారు.

ఎవరు వెళ్ళినా ఆరోపణలే!

న్యూఢిల్లీ, మే 11: ప్రభుత్వవ్యతిరేకవాదాన్ని పెంచి ప్రజలకి దేనో శని పట్టిస్తున్నారు. అక్కడికి వేసేజరుగా ఎవరు వెళ్ళినా వారిపై ఆరోపణలు వస్తున్నాయి.

1973 మార్చి నెలకు ఆంధ్రాలో మేనిఫెస్టో పని చేసే పార్టీని ఇబ్బందికి పిలిపించటం జరిగింపచేసి, ఆయనపై ఆరోపించబడిన కేసు చర్యలకు దిగాల్సి వచ్చింది. లోక్‌సభలో రభిశ్వాసతీర్మానం యిచ్చిన ఒక సమాధానాన్ని బట్టి తెలియవచ్చింది.

ఆయనకి నిలబడిన అమ్మలకు ఆయన సూచించినట్లు గూడా పేర్కొనబడింది.

ఆయన తరువాత వెళ్ళిన మేనేజరును గూడా ఇబ్బందికి పిలిపించటం జరిగింది. ఆయనపై వచ్చిన నిర్యాణలను సరిచేయ దర్యాప్తు చేసే కూడలు ప్రభుత్వపాత్ర ద్వారా జ్యుడీషియలుగా జరుగుతున్నది.

124 వ అధికరణం మార్పు బిల్లుకు రాజ్యసభ తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 11: సుప్రీంకోర్టు న్యాయమూర్తులను పదవి నుండి తొలగించేందుకు పార్లమెంటుకు అధికారాలు యిస్తూ రాజ్యాంగంలోని 124 వ అధికరణాన్ని మార్చేందుకు శ్రీ భూపేశ్‌గుప్త (సి. పి. ఐ.) తెచ్చిన బిల్లును రాజ్యసభ నిన్న తిరస్కరించింది.

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకం విషయంలో పార్లమెంటు, రాష్ట్ర రాజ్యాంగాలు తమ అభిప్రాయాలను తెలియచేసే విధంగా కల్పించాలని గూడా ఆ బిల్లు కోరుతోంది.

బిల్లుకు అనుకూలంగా 4, వ్యతిరేకంగా 35 వోట్లు వచ్చాయి.

విజయవంతముగా ప్రదర్శింపబడుతున్నది!
కనకదుర్గా (ఏ. సి.)
విజయవాడలో
ELECTRA ONE
Scope & Colour
—సుజాత పిక్చర్స్ వారి
-Devi

సెక్సు హాస్పటల్

మరుబ్బాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!

డా. A. పూర్ణచంద్రరావు (సెక్సు స్పెషలిస్టు) N.D.F.M.F.U (CEYLON) R.A.M.P.
గవర్నరుపేట, మోటిలియంరోడ్, విజయవాడ 2 (A.P.)

సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్సకలదు.

విజయవాడ శేషమహల్ (A/c)
పెబ్బాస్ గీత (A/c)
సెంటరు లిటిల్ కంట్రీ

నేడు 4 ఆటలు



ప్రజలు పత్రికలు వేనోళ్ల ప్రశంసిస్తున్న చిత్రం!
సుమధుర సంగీతమయం

ఆంధీ

నిర్మాత: ఎం. ఎస్. రెడ్డి
మూలకథ: R.D. బర్మన్
వైజయంతి లిక్చర్స్ వారి

ప్రకటన

నా క్లయింటయిన కృష్ణాజిల్లా నందిగామ తాలూకా కంచికచర్ల గ్రామం రామస్తాలు లేటు అనుమాల పిరయ్యగారి భార్య అనంతమ్మగారి తరపున తెలియజేయునది యేమనగా—

నా క్లయింటు భర్త అనుమాల పిరయ్యగారు తేది. 26.12.74న కంచికచర్ల గ్రామములో నిస్సంతుగాను, ఇంటిస్టేటుగాను మరణించినాడు. వారికి నా క్లయింటు ఒక్కతే వారసురాలై ఉన్నది. ఇతర వారసులెవ్వరూ లేరు. వారి తాలూకు యావదాస్తులు, నా క్లయింటు కొక్కరికే ఆ ప్రకారము దానదమన విక్రయాది సమస్త హక్కులలో సంక్రమించి, చనిపోయిన తేదీ నాటికి నా క్లయింటు యొక్క హక్కు, భుక్తములలో నున్నవి.

నా క్లయింటు భర్తగారికి రావలసిన బాకీలున్నవిగాని, ఇవ్వవలసిన రుణములు ఎంతమాత్రము లేవు. ఆయన తాలూకు ఆస్తులు ఎవరికీ ఏ విధమైన అన్యాక్రాంతములు చేయలేదు. ఆయన జీవిత కాలములో నెప్పుడు వీలునామా వ్రాసి ఉంచలేదు. నా క్లయింటు భర్తగారి నుండి నా క్లయింటుకు సంక్రమించిన దాన విక్రయాది సమస్త హక్కులతో అనుభవించుచున్న ఆస్తి వివరములు.

నందిగామ తాలూకా కంచికచర్ల గ్రామములోని (1) డాబా ఇల్లు (2) రేకులఇల్లు (3) ఖాళీస్థలం (4) ఎ. 9–88ట్లు మెరక (5) ఎ. 0.27ట్లు మాగాణి భూమి.

విజయవాడ 9.5.75 | వెంపటి శ్రీనివాసమూర్తి, అడ్వకేటు.

జనసంఘంపై జె. పి. వ్యాఖ్య: వాజపాయి విచారం

పాట్నా, మే 10: శ్రీ అద్వాని ప్రధాన మంత్రి అయినప్పుడే జనసంఘం దృష్టిలో సంపూర్ణ విప్లవం సాధించినట్లు అని శ్రీ జయప్రకాశ్ నారాయణ చేసిన వ్యాఖ్యలకు కష్టం కలిగించిందని శ్రీ అటల్ బిహారీ వాజపాయి తెలియచేశారు.

"ఆయన పూర్ణ విశ్వాసాన్ని మేమ్మ సాధించకలేక పోవడమే వారి ఈ వ్యాఖ్యకు కారణమని నేను గట్టిగా విశ్వసిస్తున్నాను" అని శ్రీ వాజపాయి విలేకరులతో అన్నారు. అందుకు మమ్మల్ని నిందించ వలసింది. శ్రీ జె. పి. ని నిందించడం మంచిదికాదు. అయితే మా పూర్ణ విశ్వాసాన్ని సాధించేందుకు మేము ఇంకా ఏమి చేయాలో చెప్పండని శ్రీ జె. పి. చే అడగాలనుకుంటున్నాను" అని ఆయన అన్నారు.

అయితే ఒక్క విషయం మాత్రం విశదం చెయ గోరుతున్నాను. జనసంఘం కాని, దాని వాయకులు గాని అధికారం లేక ధనం కోసం ప్రాకులాడడం లేదు. శ్రీ జె. పి. ఉద్యమానికి జనసంఘం ఇస్తున్న సహకారానికి షరతులు ఏమీ లేవు అని శ్రీ వాజపాయి వివరించారు.

పట్టు అక్టోబరులో లోక్ సభ ఎన్నికలు జరుగగలవని తాము గట్టిగా నమ్ముతున్నామని ఆయన అన్నారు. అది ఇంకా అన్నైన వాయిదా పడట మంటూ సంభవిస్తే, గుజరాత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీపడేటి స్వాయం అని అన్నారు. అల రాని పక్షంలో ప్రజల మీద మరిన్ని పన్నులు విధించే ముందే లోక్‌సభ ఎన్నికలు జరుగాలన్నదే కాంగ్రెస్ ఉద్దేశం అని ఆయన వివరించారు.

వర్తమాన సంవత్సరంలో బడ్జెట్ లోటు రు. 1000 కోట్లకు చేరగలదని ప్రభుత్వమే ఆలోచన వేస్తోంది. ఈ లోటు భర్తీ కావాలంటే పన్నులు బాగా పెంచడం తప్ప మార్గం లేదు అని ఆయన అన్నారు.

ఒక్కోజాం, ఒకే వాయకత్వం క్రింద నిర్దిష్ట కార్యక్రమం కలిగిన బలమైన పార్టీ దిశలో ప్రజాస్వామ్యమైన మార్పు తీసుకు రావడానికి చాలా అవసరం అని భారతీయ లోక్‌దల్ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్ నిన్న కలకత్తాలో అన్నారు.

కాంగ్రెసేతర ప్రత్యామ్నాయంగా అలాంటి పార్టీ ఏర్పాటు ఎంతైనా అవసరమని, ఇందుకు జాతీయ ప్రజాస్వామిక పక్షాలన్నీ ఏకం కావాలని, నిరుడు జి. ఎల్. డి. ఏర్పాటు కావడంలో ఇది ప్రారంభమైందని ఆయన ఒక పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ తెలియ చేశారు. పక్షే సాధారణ ఎన్నికలలోగా జి. ఎల్. డి, సోషలిస్టు పార్టీ, జనసంఘం, తదితర జాతీయ పక్షాలు ఏకమై దీనిని పటిష్ఠం చేయడం ఆవశ్యకం పెట్టుకుంటాయి. అంతేగాక ప్రతిపక్షాల ఐక్యత జరగవచ్చు.

మరణశిక్ష రద్దు పట్ల వివిధ దేశాల ధోరణి

ఐక్యరాజ్యసమితి, మే 11: మరణశిక్షను రద్దుచేయాలని సమితి అర్థిక సాంఘిక మండలి సిఫార్సుచేసింది. అయినా ఈ సిఫార్సు అమలులోకి రావటానికి చాలాకాలం పట్టగలదు.

సమితి ప్రధాన కార్యదర్శి ఇటీవల ప్రకటించిన ఒక నివేదికనుసరించి 102 సభ్య దేశాలలో మరణశిక్ష యింకా అమలులో వుంది. సమితి సభ్యదేశాల సంఖ్య 135, అమెరికా, ఆస్ట్రేలియా, మెక్సికోలలో కొన్నిరాష్ట్రాలలోమాత్రమే మరణశిక్ష మరద్దుచేశాయి.

మరణశిక్ష విషయంలో వేర్వేరు సభ్య దేశాలకు వేర్వేరు అభిప్రాయాలున్నాయని సమితి కార్యదర్శి ని వేదికనవలసించింది. కొన్నిదేశాలు మరణశిక్షను త్వరలో రద్దు చెయడానికి వీలు ఖంగా వున్నాయి. కొన్ని రద్దుచేయాలనే వైపు మొగ్గుతున్నాయి. మరికొన్ని దేశాలు మరణశిక్ష దురదృష్టకరమైనదే అయినా తప్పనిసరి అనే భావనలో వున్నాయి. మరణశిక్ష విధించటం తమ సార్వభౌమత్వాధికారానికి సంబంధించిన విషయమని మరికొన్ని దేశాలు భావిస్తున్నాయి.

క్షామ సహాయంకోసం ఢిల్లీకి రెవిన్యూమంత్రి పయనం

హైదరాబాదు, మే 11: రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి మే 12వ తేదీ ఇక్కడి నుండి విమానంలో ఢిల్లీ వెడుతున్నారు. కేంద్ర వాయకులతో రాష్ట్రంలో స్వాతంత్ర్య యోధులకు పెన్షన్ ప్రాంతాలకు కేంద్ర సహాయాన్ని గూర్చి మే 13 నుంచి 16 వరకు చర్చిస్తారు. 16వ తేదీ హైదరాబాదుకు తిరిగివస్తారు.

సిద్దిపేటలో సరస్వతి శిశుమందిరం వార్షికోత్సవం

సిద్దిపేట, మే 10: స్థానిక ప్రజాస్వామిక శిశుమందిరం ప్రథమ వార్షికోత్సవం ఎన్. జి. ఓ. భవనంలో జరిగింది. శ్రీ కె. నాగభూషణం సభకు అధ్యక్షత వహించారు. మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ బి. రామాంజనేయులు ముఖ్యఅతిథిగా వచ్చారు. శ్రీ కరాటి ఆంతయ్య స్వాగతం చెప్పారు. శ్రీ కన్నాలాల్ శిశుమందిరం కార్యకలాపాలపై నివేదిక సమర్పించారు. శ్రీ పరాశరం గోపాలకృష్ణ మూర్తి ప్రసంగించారు. శ్రీ బి. నారాయణ సందేశ సమర్పణ చేశారు. (స్వ.వి.)

తీహారికోటనుండి ఆర్యభటుకు ఆదేశాలు

బెంగుళూరు, మే 11: భూప్రదక్షిణం చేస్తున్న భారత ఉపగ్రహం ఆర్యభటకు శ్రీహరికోట కేంద్రం నుండి ఆదేశాలు పంపటం రేపటి నుండి ప్రారంభం కాగలదు. ఉపగ్రహ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రొఫెసర్ యు. ఆర్. రావు ఈ విషయం వెల్లడించారు. సంకేతాల రూపంలో ఈ ఆదేశాలను ప్రారంభంలో శ్రీహరికోట కేంద్రం నుండి మాత్రమే పంపటం జరుగుతుందని ఆయన అన్నారు.

ఇకపై ఆర్యభటపై ఒకదాని తరువాత ఒకటిగా ప్రయోగాలు జరుపుతామనీ, రేపటి నుండి రెండురోజుల పాటు కమ్యూనికేషన్ల ప్రయోగం జరిపి దాని ద్వారా ఉపగ్రహ స్థితిని కచ్చితంగా తెలుసుకుంటామనీ ప్రొఫెసర్ రావు అన్నారు.

ఇంతవరకూ సేకరించిన సమాచారాన్ని అనుసరించి అంతా సక్రమంగా పని చేస్తున్నదనీ, నేటి ప్రాతఃకాలానికి ఆర్యభట 311 సార్లు భూప్రదక్షిణ చేసిందనీ ఆయన అన్నారు.

సిక్కిం/పజలహర్షం

గాంగ్‌టక్, మే 11: సిక్కిం భారతయూనియన్‌లో అంతర్భాగంగా ఇప్పటికి 11 శాసన సభలు ధృవీకరించినందుకు సిక్కిం ప్రజలు హర్షం ప్రకటించారు. సిక్కిం బిల్లుకు రాష్ట్రపతి అమోదం ఏ రోజనుంచి వారావచ్చు. దాని కోసమే ఇటటి సజలు ఎదురుచూస్తున్నారు. సిక్కిం రాజకీయాధికారి శ్రీ గురుబచన్‌సింగ్ ఈ నెలం14 న ఇక్కడ నుంచి ఢిల్లీ బయలుదేరుతున్నారు.

ఒకరు అరవైఐదు మందు పెట్టుకుంటే, ఇంకొకరు ఆత్మవిశ్వాసాన్ని విశాల హృదయాన్ని మందుపెట్టుకున్నారు

ఇద్దరు మంచిగుణములవ్రజ బంయగాథ!



—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

మాడూరి సమస్య

స్కూలు భవనం

బాబు

ఎన్నికలు

ఎన్నికలు న్యాయంగా జరగాలంటే 'జాతి' వారీగా ఒక్క రెప్రెంపు ఇవ్వడం అనేదాని ప్రభుత్వం కక్షిదారు అంగీకరించ నిరాకరించి ఎన్నికల్లో తమకు అన్యాయంగా జరగాల్సిన ప్రభుత్వ లక్ష్యమని చేరిపేయాలని ఆయన అన్నారు.

బస్ షెల్టర్ ప్రారంభోత్సవం

హైదరాబాదు, మే 11: స్థానిక ఎమ్మెల్యే క్లబ్‌వారు ఎన్ని ప్రజాసేవా కార్యక్రమాలు నడిపి రోడ్డు ప్రక్కన బస్ షెల్టర్‌ను ఆదివారం మధ్యాహ్నం శ్రీ ఎమ్. ఏనా సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ యు. ఎల్, అధ్యక్షత వహించారు. బస్ షెల్టర్ నిర్మాణానికి సహకారం అందించిన శ్రీ పి. ఎల్. సత్యనారాయణను సన్మానించారు. (స్వ. వి.)

మారు వేయి కళ్లతో వదురు చూస్తున్న చిత్రం!....

మే 16 విడుదల
అమితాబ్ x ప్రాణ్ నటించిన పూర్తి యాక్షన్ చిత్రం

మేజిక్ బాక్స్

నిర్మాత: రవిటాండన్
నిర్మాత: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

ఏప్రిల్ 24 నుండి ఏకధాటిగా నిర్మాణం జరుపుకుంటూ అతి త్వరలో మీ ముందుకు రావడానికి పసుపు కుంకుమలు దిద్దుకుంటూ సింగారించు కుంటున్న.....

యన్.వి.యస్. ప్రొడక్షన్స్ వారి...

చిట్టెమ్మ - చిలకమ్మ

కథ: యన్.వి. సుబ్బరాజు * స్క్రీన్‌ప్లే: పి. చంద్రశేఖర రెడ్డి బి.ఏ.
నిర్మాత: అల్లూరి వెంకట్రాజు * దర్శకత్వం: పాలవరపు బ్రహ్మానందరావు
మాటలు: అప్పలాచార్య * సంగీతం: సత్యం



ఆంధ్ర సువర్ణ ఫిలింస్ వారి
నటేష్ ఫిలింస్